19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
గురువారం | 4 డిసెంబరు 2025 | పేజీలు 8



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలానికి చెందిన 11 మంది కి నిధులు మంజూర య్యాయి. మండల పరిధిలోని 11 మంది అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి చికిత్సలు చేఇంచు కున్నారు.చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు.తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు ల రూపంలో భట్టిప్రోలు గ్రామం కు చెందిన వేల్పూరి శ్రీనివాసరావు కు రూ 7, 969లు,మద్దుల సత్యనారాయణ కు రూ 23,645 లు,నంబూరి మేరి రాణి కి రూ 8, 000లు,సమీర్ బేగ్ గారికి రూ 32, 639లు,బొమ్మిశెట్టి ఉషారాణి కి రూ 46,000 లు,అదిన రామారావు కు రూ 67,000 లు,బెగ్ రహము తున్నిసా కు రూ 31,084 లు, సముద్రాల రాజకుమారి కి రూ 20, 000లు,గుత్తావారిపాలెం గ్రామం కు చెందిన వాకా సామ్రాజ్యం కు రూ 22,110లు,వెల్లటూరు గ్రామంకు చెందిన బండికోలు విజయలక్ష్మి కి రూ 25,000 లు,వెనిగళ్ళ పద్మ కు రూ 20,000లు,మొత్తం రూ 3,03,437 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కు రూపం లో అందచేసిన మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు ఆనంద బాబు బుధవారం అందించారు.ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి



## విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపట్నం, మేజర్ న్యూస్: ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని మండల విద్యాశాఖ అధికారి జి. శేషు గోపాలం అన్నారు. నిజాంపట్నం మండలం కొత్తపాలెం పంచాయతీ నక్షత్రం నగరంలో ఉన్న ఎంపీయుపి పాఠశాలల్లో చదువుతున్న 6 వ తరగతి విద్యార్థి వల్లభనేని చైతన్య ఇటీవల ప్రమాదవశాత్తో భట్టిప్రోలు డ్రైనేజ్ కాలువలో పడి మృతి చెందిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా ఆ కుటుంబానికి నిజాంపట్నం లో ఉన్న ఆల్ కమల్ క్రియేటివ్ అకాడమీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరపు నుండి ప్రిన్స్ పాల్ షంషీర్ ఆలోచనలతో మృతుని కుటుంబానికి పాఠశాల తరుపున ఆర్థిక సహాయం అందించాలని స్కూల్ హెడ్ మాస్టర్ కందుల కళ్యాణి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చేయూతనిచ్చి రూ 22, వేలు విరాళంగా బుధవారం మండల విద్యాశాఖ అధికారి జి .శేషు గోపాలం కి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ శేషుగోపాలం విద్యార్థు లను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా ఎల్లమాటి దాసుబాబు

వేమూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా వేమురు నియోజకవర్గం వరహాపురం గ్రామానికి చెందిన ఎల్లమాటి దాసుబాబు నియమితులయ్యారు,భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో దాసు బాబు నియామకాన్ని ప్రకటించారు, పార్టీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు పన్నతల సురేష్ సిఫార్సులు మేరకు ఎల్లమాటి దాసుబాబు ను జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షునిగా నియమితులైన దాసుబాబును పలువురు అభినందించారు.తనపై ఉన్న నమ్మకంతో జిల్లా ఎస్సీ మోర్చా పదవి అప్పగించిన పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ అభివృద్ధికి శక్తివంచ లేకుండా కృషి చేస్తానని దాసుబాబు హామీ ఇచ్చారు.



## వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయటంలో వ్యవసాయ విద్య కీలకపాత్ర పోషిస్తుందని ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రవిబాబు అన్నారు. బుధవారం వ్యవసాయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేట్ డాక్టర్ డిడి స్మిత్, డాక్టర్ కే కృపావతి, డాక్టర్ కేవీఎస్ రామిరెడ్డి, డాక్టర్ ఎ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతిభావంతుల దినోత్సవం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం ఎంపీపీ స్కూల్ ఇందిరానగర్ భవిత సెంటర్ లో ప్రపంచ ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులు గా ఎం ఈ ఓ లు మనోరంజని, విజయశ్రీ లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకొని లబ్ది పొందాలని వివరించారు. పిల్లలందరికీ బహుమతుల ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి.శైలజ,ఎం.లక్ష్మీ భవాని,చందన,జాన్ ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమత్ వ్రతం, దీక్షా విరమణ





అద్దంకి, మేజర్‌న్యూస్ : అద్దంకి మండలం సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా హనుమత్ వ్రతం, దీక్షా విరమణ కార్యక్రమం జరిగినది. ఆంజనేయ స్వామి మాలవేసిన భక్తులు ఉదయాన్నే ఆలయ ప్రదక్షణ చేసి తదుపరి హనుమత్ వ్రతం పూర్ణాహుతి హెూమము, తదనంతరం 350 మాల దారులకు మాల విరమణ జరిగింది. స్వామివారి ఉత్సవమూర్తులకు అభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మధ్యాహ్నం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. బల్లికురవ మండలం కొండాయపాలెం వాస్తవ్యులు దూళిపాళ్ల రామ గోవిందం ఈ కార్యక్రమాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండల సభ్యులు నూతి ప్రసాదు, బత్తుల చంద్రశేఖర్ ,నాగమ్మ, వెంకటనారాయణమ్మ , ఆకుల కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు పాలక మండల అధ్యక్షులు చుండూరి మురళి సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. హనుమత్ వ్రతం కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు మురళి సుధాకర్ దంపతులు పాల్గొని పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం ఇచ్చి స్వామివారి కంకణాలు అందజేశారు.

## ప్రతిభావంతులు అన్ని రంగాల్లో రాణించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలను ప్రతిభావంతుల ఉపయోగిం చుకొని అన్ని రంగాలలో రాణించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు సూచించారు.బుధవారం రేపల్లె మండల న్యాయ సేవాకధికార సంస్థ చైర్మన్ వారి సూచనల మేరకు 22వ వార్డు నందుగల భవిత ప్రభుత్వ వికలాంగుల పాఠశాలలో అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతిభావంతులు అన్ని రంగాలలో రాణిస్తూ క్రికెట్ ను కూడా ఆడుతూ ఒలంపిక్స్ లో పథకాలు సాధించి దేశానికి గర్వకారణంగా నిలబడుతున్నారని అని తెలిపారు.జిల్లా స్థాయిలో నిర్వహించబడిన ఆటల పోరీలు మొదటి రెండవ తృతీయ బహుమతులు పొందిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సూర్యప్రకాష్ ,డిప్యూటీ ఎంపీడీవో వి వి డి వి ప్రసాద్ బాబు, ఎంఈఓ సురేష్ , పాఠశాల సిబ్బంది అనురాధ మండల న్యాయ సేవాధికారి సంస్థ తరఫున పారా లీగల్ వాలంటీర్లు చెన్నునాగమల్లేశ్వరరావు , తాహిర్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పిపిపి విధానం విరమించుకోవాలి



రేపల్లె , మేజర్‌న్యూస్: పేద ప్రజలకు వైద్యం వైద్య విద్యను దూరం చేయాలని కూటమి ప్రభుత్వం తీసుకు వస్తున్న పి పి పి విధానం విరమించుకోవాలని వైయస్సార్ పార్టీ బాపట్ల జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రభు కిరణ్ కోరారు బుధవారం పట్టణంలోని మూడు ఐదు వార్డులలో కోటి సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభు కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 17 మెడికల్ కళాశాలలను కేంద్రం నుంచి అనుమతులు తీసుకు వచ్చి ప్రజలకు వైద్య సదుపాయాలను ఉచితంగా అందించేందుకు కృషి చేస్తే కూటమి ప్రభుత్వం వైద్యశాలలను ప్రవేట్ వ్యక్తులకు అప్పచెప్పాలని చూడటం పేదలను వైద్యానికి దూరం చేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైఎస్ ఆర్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబెద్, మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, నీలా వీరేంద్ర, ఐదవ వార్డ్ ఇంచార్జ నీలా కోటేశ్వరరావు, వీసం నాగలక్ష్మి, అబ్దుల్ ఖుద్దుస్, గౌస్, బాషా,రెండవ వార్డు కౌన్సిలర్ విజయానంద్, చేనేత విభాగం అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యలను వెంటనే స్పందిస్తాం: ఎస్సై

వేటపాలెం, మేజర్‌న్యూస్: దివ్యాంగులకు ఎదురయ్యే ఎలాంటి సమస్యకైనా వెంటనే స్పందించి పరిష్కారం అందిస్తానని వేటపాలెం ఎస్సై జనార్ధన్ హామీ ఇచ్చారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో దివ్యంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంపును అధికారికంగా దివ్యాంగుల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ, “పోలీసు స్టేషన్‌కు వచ్చే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారి అవసరాలు, హక్కులను గౌరవించే విధంగా సౌకర్యాలు కల్పించడం మా బాధ్యత” అని పేర్కొన్నారు.తరువాత దివ్యాంగులకు నిత్యావసర సరుకులను స్వయంగా పంపిణీ చేసి వారి సంక్షేమం పట్ల తన అంకితభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులు ఎస్సై జనార్ధన్ చర్యలను అభినందిస్తూ ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## రైతు సేవా కేంద్రంలో గ్రామసభ

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరై రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. సభ ప్రారంభం ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించారు. తరువాత మాట్లాడుతూ, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎరిక్షన్ బాబు స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతిక పద్ధతులతో పంట ఉత్పాదకత పెంపు, కొత్త విధానాల పరిచయం, వ్యవసాయ రంగం ఆధునీకరణకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటోందని వివరించారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు తక్షణ సాయంతో పాటు పంట పునరుద్ధరణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. రైతులకు పంటల సంరక్షణ, మార్కెట్ ధరల పరిస్థితులపై ఎరిక్షన్ బాబు స్వయంగా అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం రైతుల భుజాన నిలబడి, వ్యవసాయాన్ని లాభదాయకరంగంగా మార్చడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎడి, ఎఓ, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. గ్రామస్థులు కూడా అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# నెల రోజుల్లో రోడ్డు ఏర్పాటు చేయాలి

ఓఎంసి అధికారులకు ఎమ్మెల్యే జనార్ధన్‌రావు ఆదేశం

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక 21వ డివిజన్ ఎన్‌జిఓ హోం ప్రాంతంలో నెల రోజుల్లో రోడ్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఒంగోలు కార్పొరేషన్ అధికారులను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశించారు. తమకు రోడ్డులేని కారణంగా నడిచేందుకు ఇబ్బంది పడుతున్నామని ఆప్రాంత ప్రజలు ఎమ్మెల్యే దామచర్ల దృష్టికి తీసుకు వచ్చారు. ఈవిషయంపై స్పందించిన ఎమ్మెల్యే కార్పొరేషన్ అధికారులతో కలిసి బుధవారం ఆప్రాంతంలో పర్యటించారు. వారి సమస్యను నేరుగా చూశారు. వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆప్రాతంలో ఉన్న ఆక్రమణలు తొలగించి నెల రోజుల్లో ప్రజలు నడిచేందుకు వీలుగా సౌకర్య వంతమైన రోడ్డు ఏర్పాటు చేస్తామని స్థానికులకు తెలియజేశారు.రోడ్డు ఏర్పాటు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ఏర్పాటు వల్ల ఎవరికైనా స్థానికులకు ఇబ్బంది జరిగితే టిడిఆర్ బాండ్ల రూపంలో వారికి పరిహారం ఇచ్చి న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు బాబురావు, కాశీరావు, పొన్నారసు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు వక్రబుద్ధి మార్చుకోండి

హితవు పలికిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

పొదిలి, మేజర్‌న్యూస్: వైసీపీ నాయకులు వక్రబుద్ధి మార్చుకోవాలని మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి హితవు పలికారు. బుధవారం మండలంలోని ఆముదాల పల్లి పంచాయతీలో ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసీపీ నాయకులు ప్రజల్లో కనుమరుగైపోతామన్న ఆలో చనతో సంబంధం లేని విషయాలను మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ఓర్చలేక పాలనలో తప్పు పట్టడానికి ఏమీ లేక చిన్న విష



యాన్ని పట్టుకొని వైసీపీ నాయకులు ఊగిసలాడటం ఎంతవరకు సమంజసమని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి ఏమి దొరక్కపోగా మెడికల్ కాలేజీల కోసం కోటి సంతకా లని నాటకానికి తెరతీయడం తప్పును కప్పిపుచ్చు కోవడమేనన్నారు. గతంలో వైసీపీ పాలనను చూసి వెళ్లిపోయిన కంపెనీ ప్రతినిధులు చంద్రబాబు పాలనను చూసి రాష్ట్రానికి తిరిగి రానున్నాయని గుర్తు చేశారు. ప్రజలు ఒకటే గుర్తుంచుకోవాలని పనిచేసే ప్రభుత్వం ఏది భయపెట్టే ప్రభుత్వం ఏది ఏ ప్రభుత్వంలో మంచి జరిగిందనే విషయాలను గుర్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, రైతులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## బిక్ష వసతి కల్పించిన టిడిపి యువనేత బోయినరాయుడు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలకేంద్రమైన సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ స్వాము లకు బుధవారం సిఎస్ పురం పట్టణానికి చెందిన మండల టిడిపి యువనేత బోయినరాయుడు మౌనిక దంపతులు కుమారుడు మహావీర్ రాయల్ పుట్టినరోజు సందర్భంగా బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బిక్షదాత బోయినారాయుడు దంపతులకు ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలిపి పుట్టినరోజు జరుపుకుంటున్న చిరంజీవి మహావీర్ రాయల్‌కు సకల ఆశీస్సులు కలిగి ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు.

## మెగా పిటిఎం ఘనంగా నిర్వహించాలి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం శు క్రవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మెగా పిటియం సమావేశాలను మండలంలోని అన్ని పాఠశా లల్లో ప్రధానోపాధ్యాయులు ఘనంగా నిర్వహించాలని ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించి మెగా పిటియం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దుబాగుంట గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం విజయవంతంగా ప్రసారం అయ్యింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రత్యక్ష ప్రసారాన్ని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి రైతులతో కలిసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ షేక్. జైన లుద్దీన్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షు దయిండే శివశంకర్, పట్టణ ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చర్చి ఫాస్టర్ హత్యకేసులో నిందితులు అరెస్ట్

డిఎస్పీ సాయిఈశ్వర్ యశ్వంత్

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని మాచవరం గ్రామంలో ఫాస్టర్ ఉడుముల ప్రకాష్ ను హత్య చేసిన కేసులో 12మంది ముద్దాయిలను అరెస్ట్ చేసినట్లు కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ తెలిపారు.స్థానిక పోలీస్టేషన్ బుధవారం విలేఖర్ల సమావేశం నిర్వహిం చారు. హత్య కేసులో ఏ 1గా మాచవరం గ్రామానికి చెందిన చీమలదిన్నె వెంగయ్య ,2 గా తాళ్లపల్లి కొండమ్మ ,3 గా బాల వెంగయ్య ,4 వెంగళరావు ,5 చీమలదిన్నె వంశీ ,6 గురవమ్మ ,7 భూతంవారిపల్లి కి చెందిన పిక్కిలి మధు ,8 మాచవరం గ్రామానికి చెందిన తాళ్లపల్లి గురుబాబు ,9 మాలకొండయ్య ,10 కనిగిరి కి చెందిన పోలిచర్ల చెన్నకేశవులు ,11 కోడూరి లక్ష్మి ప్రసన్న ,12 ఉర్లగంటి పిచ్చయ్య లను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. నిందింతులను కనిగిరి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రూపశ్రీ రిమాండ్ విధించడంతో ఒంగోలు జైలుకు తరలించారు .సమావేవంలో ఎస్సై టి శ్రీరామ్ ,పోలీసు సిబ్బంది ఉన్నారు.



## దేవాలయాల పునరుద్ధరణకు 5.85కోట్లు మంజూరు



అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి నియోజక వర్గంలోని దేవాలయాల పునరుద్ధరణ కు 5.85 కోట్లు మంజూరైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అద్దంకి మండలంలోని ధర్మవరం భీమలింగేశ్వర స్వామి దేవస్థానం, నాగులపాడు శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం, రాళ్లపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం, సంతమాగు లూరు మండలంలోని కుందుర్రు శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థానం, పంగులూరు మండలం రేణింగవరం శ్రీ మూలస్థానేశ్వరస్వామి దేవస్థానం, బల్లికురవ శ్రీరాములవారి అండ్ శ్రీఆంజనేయస్వామి దేవాలయాలకు సర్వశ్రే యోనిది నుంచి 4.02కోట్లుతో పాటు గ్రామస్తులు 1.83 కోట్లు కలిపి మొత్తం 5.85 కోట్లు మంజూరైనట్లు మంత్రి వెల్లడించారు. వీటితోపాటు అతి తక్కువ ఆదాయం ఉన్న పంగులూరు మండలం తక్కెళ్ళపాడు పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం, అద్దంకి మండలం ఉప్పలపాడు రేణుకాదేవి దేవస్థానం ధూపదీప నైవేద్యాలకు గాను 10వేలు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

## హాస్టళ్ళ నిర్వాహణలో నిర్లక్ష్యం తగదు

విద్యార్ధులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించాలి

బిసి, ఎస్సీ బాలుర హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఎంత మాత్రమూ సహించబోనని కలెక్టర్ పి.రాజాబాబు స్పష్టం చేశారు. హాస్టళ్లలోని పరిస్థితులను పర్యవేక్షించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్లపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మద్దిపాడులోని బీసీ, ఎస్సీ బాలుర హాస్టళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా ప్రాంగణాలు మొత్తం కలియతిరిగి తరగతి గదులను, టాయిలెట్లను, ఇతర వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. బీసీ హాస్టల్లో మరుగుదొడ్లు సరిగా లేకపోవడంతో వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్టర్లను తనిఖీ చేసి వంట సరుకుల నిల్వలను పరిశీలించారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం సరఫరా చేసిన వేరుశనగ చిక్కీలను వారికి సక్రమంగా వార్డెన్ అందజేయకపోవటంపై తీవ్రంగా కోప్పడ్డారు. వార్డెన్ ను తక్షణమే అక్కడి నుంచి బదిలీ చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతిని ఆదేశించారు. విశాలమైన హాస్టల్ ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఎస్సీ హాస్టల్‌లో స్టడీ అవర్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రెండు హాస్టళ్లలోని విద్యార్థుల సంఖ్య, తాగునీటి సౌకర్యం, వారి ఆరోగ్య స్థితిగతులు, క్రమంగా చేస్తున్న వైద్యపరీక్షలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డీఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకర రావు, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు ఉన్నారు.

## బిఆర్ ఆక్స్ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ



కనిగిరి, మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా ఫోరెన్సిక్ సైన్స్ ప్రవేశ పరీక్షలో కనిగిరి బిఆర్ ఆక్స్ఫర్డ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటినట్లు కళాశాల డైరెక్టర్ పగడాల రాంబాబు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఐఐటి మరియు నీట్ ర్యాంకులు సాధించటం మాకళాశాల యొక్క ప్రథమ ఉద్దేశం అని తెలియజేశారు.ఈ ప్రవేశ పరీక్షకు 9మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 8మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. అంతేగాక డి నాగగంగ ఈ ప్రవేశ పరీక్షలో 69/100 మార్కులు సాధించి ర్యాంక్‌ను స్వాదినం చేసుకుంది. ఈసందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను కళాశాల కారస్పాడెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్లు షేక్. షియాజ్, బాలభాస్కర్, నరేంద్రబాబు బాయ్స్ క్యాంపస్ ప్రిన్సిపాల్ బి ప్రవీణ్‌కుమార్, గర్ల్స్‌క్యాంపస్ ఇంచార్జి సామ్రాజ్యం, వైస్ ప్రిన్సిపాల్ బెల్లంకొండ.రంగా పాల్గొని విద్యార్థులను అభినందించారు.


మంత్రి గారికి జన్మదిన
శుభాకాంక్షలు
అభివృద్ధి ప్రధాత, నిత్య శ్రామికులు,
పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల మనిషి,
మా డైనమిక్ లీడర్, రాష్ట్ర మంత్రి వర్యులు
శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు
రాష్ట్ర దివ్యాంగుల & వయోవృద్ధుల
సంక్షేమ శాఖా మాత్యులు
కర్ణ కోటిరెడ్డి - శ్రీమతి తిరుపతమ్మ
ఏ.యం.సి. ఛైర్మన్, కొండేపి


జన్మదిన శుభాకాంక్షలు
పేద ప్రజల ఆశాజ్యోతి, నిస్వార్ధ
ప్రజా నాయకులు, ప్రజల మనిషి,
రాష్ట్ర దివ్యాంగుల & వయోవృద్ధుల సంక్షేమ శాఖా మాత్యులు
శ్రీ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
తల్లపనేని రవికుమార్
గ్రామ సర్పంచ్
తూర్పు నాయుడు పాలెం
పాతూరి వెంకటేశ్వర్లు
తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు
తూర్పు నాయుడు పాలెం


చలంచర్ల కావేరి
సర్పంచ్, ఆవులమంద
జన్మదిన శుభాకాంక్షలు
దర్శి నియోజకవర్గ ప్రజల అభిమాన నేత,
మా యంగ్ & డైనమిక్ లీడర్
డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
భవిష్యత్‌లో మీరు మరెన్నో పుట్టినరోజు
వేడుకలు జరుపుకోవాలని, మరెన్నో
ఉన్నత పథవులు అధిరోహించాలని
ఆ భగవంతుని కోరుకుంటూ.....
HAPPY Birthday ANNA
గొట్టిపాటి వెంకటేశ్వర్లు
టీడీపీ సీనియర్ నాయకులు
ఆవులమంద, కురిచేడు (మం)
కందిమళ్ళ ఆంజనేయులు
టీడీపీ యువ నాయకులు
కల్లూరు, కురిచేడు (మం)
పిడికిటి సీతారామయ్య
సొసైటీ ప్రెసిడెంట్, కురిచేడు
వేగినటి శ్రీను
టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు
ఆవులమంద, కురిచేడు (మం)
నల్లమడుగు నాగేశ్వరరావు
రేషన్ డీలర్
ఆవులమంద, కురిచేడు (మం)
గొట్టిపాటి వెంకటేశ్వర్లు
ఫీల్డ్ అసిస్టెంట్
ఆవులమంద, కురిచేడు (మం)




## ప్రజలకు సురక్షితమైన నీరందిస్తాం
### ఒంగోలు మేయర్, కమిషనర్ వెల్లడి

ఒంగోలులోని అన్నీ ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రపరిచి, వాటి ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని తాగునీటిని సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసేందుకు ప్రభుత్వం డిసెంబర్ మాసాన్ని జల సురక్ష మాసంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 22 ఈఎల్ఎస్ఆర్‌లను శుభ్రం చేయిస్తామని చెప్పారు. ఈకార్యక్రమాన్ని బుధవారం 15వ డివిజన్ రాంనగర్ తొమ్మిదోలైన్‌లో ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద మేయర్, కమిషనర్‌లు లాంఛనంగా ప్రారంభించారు. నగరంలో ఒకే రోజు ఆరు ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను క్లీన్ చేయించినట్లు ఇంజనీరింగ్ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, కమిషనర్‌తోపాటు ఇంజనీర్ ఏసయ్య, 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపి, ఎఈ అనీల్, ట్యాప్ ఇన్స్‌పెక్టర్ నరసింహారావు, 15వ డివిజన్ టిడిపి అధ్యక్షులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## లారీ- ద్విచక్రవాహనం ఢీకొని ఒకరి మృతి




సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని అద్దంకి నార్కెట్పల్లి హైవేపై పొట్ట వారి పాలెం అడ్డరోడ్డు జంక్షన్ లో బుధవారం మధ్యాహ్నం అశోక్ లేలాండ్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా వాహన చోదకుడు లారీ వెనుక చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు మృతుడు రొంపిచర్ల మండలం అచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన జాష్టి నాగేశ్వరరావు గా పోలీసులు గుర్తించారు మృతుడు తన టీవీఎస్ ఎక్సెల్ వాహనాన్ని రిపేర్ చేయించుకునేందుకు అడ్డరోడ్డు రాగ లారీ ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు సంఘటనా స్థలాన్ని ఎస్సై పట్టాభి రామయ్య సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చీమకుర్తిలో ఘంటసాల జయంతి వేడుకలు ప్రారంభం
### విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్థానిక శ్రీ విద్యానికేతన్ హైస్కూల్ ప్రాంగణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవాఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో బుధవారం గాన గంధర్వుడు ఘంటసాల 103వ జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఘంటసాల పాటలలో పోటీలు నిర్వహించారు. సుమారు 200మంది విద్యార్థులు పాటల పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగా వి.ప్రత్యూష, నాగ తులసి, సుస్మిత, సింధు, వాసవి, వరుణ్ తేజ్ నిలిచారు. విజేతలకు నేడు ఘంటసాల జయంతిరోజు ఘంటసాల విగ్రహం వద్ద విజేతలకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ మద్దాళి మాధవ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా నికేతన్ కరస్పాండెంట్ రవీంద్ర, ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరావు, పి.ఇ.టీ. వెంకట్రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, శేషగిరిరావు, శిరీష, రమేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురంలోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా భవిత కేంద్రంలో వికలాంగుల మధ్య ఎంఇఓ కొండారెడ్డి, ఉపాధ్యాయులు, నాయకులు కేక్‌కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపి అనంతరం పిల్లలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ కొండారెడ్డి, ఎస్టీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యల్.ఆంథోనీ, పిఏసిఎస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు, శ్రీను, పెద్దన్న, ఉపాధ్యాయులు, భవిత సిబ్బంది, పిల్లలు ఉన్నారు.

# రైతు సేవలో ప్రభుత్వం: కలెక్టర్

పంగులూరు, మేజర్‌న్యూస్: రైతుల వద్దకే ప్రభుత్వం వచ్చి, రైతుల సందేహాలు సమస్యలు తెలుసుకుని, అందుకని గుణంగా ముందుకు సాగటం రైతుల విజయానికి నాంది అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చందలూరు గ్రామంలో గల రామాలయం దగ్గర "రైతన్న మీకోసం" వారోత్సవాలు, వర్క్ షాపు జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ నుండి మద్దతు మొదలైన అంశాలపై వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు రైతులు వారి సమస్యలను, సందేహాలను కలెక్టర్ను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు నరేంద్ర ,డివి సుబ్బారావు మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో తమ అనుభవాలను రైతులకు వివరించారు. వ్యవసాయంలో రైతులకు గిట్టుబాటు ధరలు ఉండటం లేదని,శనగ పంటలు ఎండు తెగులు, మిర్చిలో బొబ్బర తెగుళ్లు వస్తున్నాయని, వ్యవసాయంలో రైతులు ఖర్చు ఎలా తగ్గించుకోవాలో అనే అంశంపై బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు శ్రీనివాసులు, బిందు మాధవి






రైతులకు తెలియజేశారు. పంటల భీమా, పంట నష్టపరిహారం నా మీద రైతు వెంకట రామారావు అడిగిన ప్రశ్నలకు మార్టూరు ఏడిఏ సుదర్శన్ రాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి డి. సుబ్బారెడ్డి సమాధానం చెప్పారు. చందలూరు గ్రామంలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఊర వాగు, నది వాగులపై చెక్ డ్యాములు నిర్మించాలని గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు కోరారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు శిరీష, అశోక్లు పకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన చిత్రపటాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చూసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.స్వరూపరాణి, తాసిల్దార్ పీ. సింగరావు, ఈ ఓఆర్డీలు సుమంత్, శ్రీనివాసరెడ్డి, మండల ప్రత్యేక అధికారి అనంతరాజు, మార్టూరు ఏడిఏ సుదర్శన్ రాజు,మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారెడ్డి, దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, వాసు, మండల విద్యాశాఖ అధికారి వీరాంజనేయులు, ఏపీవో సంతోషం, చందలూరు గ్రామ సర్పంచి పెంట్యాల కృష్ణారావు, పంచాయతీ సెక్రెటరీ కళ్యాణి, ఎంపీటీసీ వాసవి శేషరావు, హార్టికల్చర్ అధికారి దీప్తి, హౌసింగ్ ఏఈ కిషోర్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో విభిన్న ప్రతిభావంతులను పోత్సహించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. బుధవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమైనఅన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఆయన చెప్పారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల్లో విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు పదోన్నతులు కల్పిస్తా మని ఆయన చెప్పారు. ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆయన చెప్పారు. విభిన్న ప్రతిభావంతులకు నెలకు 6వేల రూపాయలు పెన్షన్లు ప్రభుత్వం అందిస్తుందని ఆయన చెప్పారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల కోసం సమగ్ర సంక్షేమ హాస్టల్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించామని ఆయన చెప్పారు. అనంతరం విభిన్న ప్రతిభా వంతులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్, గంగాడ సుజాత, జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, లోక్ ఆదాలత్ జడ్జి ఎస్.కె ఇబ్రహీం షరీఫ్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అధికారి సువర్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిపిఎస్, ఎల్ఆర్ఎస్‌లను విజయవంతం చేయాలి
### -నగర మేయర్, కమిషనర్ విజ్ఞప్తి

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం(బిపిఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం(ఎల్ఆర్ఎస్)లను ఒంగోలు నగరంలో విజయవంతం చేయాలని నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్‌కె వెంకటేశ్వరరావులు కోరారు. ప్రభుత్వం నూతనంగా తీసుకు వచ్చిన బిపిఎస్,ఎల్ఆర్ఎస్ పథకాలమీద నగరంలోని ఎన్ఆర్ఆర్ కళాక్షేత్రంలో బుధవారం బిల్డర్లు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్, కమిషనర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిపిఎస్‌కు సంబంధించి ఇదే చివరి అవకాశమని ప్రభుత్వం చాలా స్పష్టంగా చెప్పిన విషయాలను అందరూ గుర్తించుకోవాలని కోరారు. నిర్ణీత సమయం లోపు నగరంలో అనుమతి లేని కట్టడాలు, అనుమతి ఉండి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కట్టడాలను బిపిఎస్‌లో రెగ్యులర్ చేసుకోవాలని కోరారు. వార్డు ప్లానింగ్ సెక్రటరీలు వారి పరిధిలో పర్యటించి అక్రమ కట్టడాలను గుర్తించి, వారి చేత దరఖాస్తు చేయించాలని సూచించారు. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీం నిబంధనలు కూడా అందరికి విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. బిపిఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల ద్వారా నగర పాలక సంస్థకు కూడా భారీగానే నిధులు వచ్చే అవకాశం ఉన్నందున ఈ రెండు పథకాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ మధు కుమార్, ఎసిపి సుధాకర్, టిపిఓ బాబురావు, ఒడా అధికారులు, పాల్గొన్నారు.






## దశదిన కర్మలో ఎమ్మెల్యే కందుల

పొదిలి, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, మాజీ పొదిలి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దివంగత ఆవులూరి కోటేశ్వరరావు దశదినకర్మ కార్యక్రమంలో బుధవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి, రైతుసంఘం నాయకునిగా ఆవులూరికోటేశ్వరరావు చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కూటమి నాయకులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు కనిగిరి మండలంలో మొత్తం మూడు అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎంఈఓ డివి సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు .వీటిలో ఒకటి స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు ,రెండు ఎస్ జి టి పోస్టులు ఉన్నట్లు చెప్పారు .స్కూల్ అసిస్టెంట్ కు నెలకు 12500,ఎస్జీటీకి 10000లు చొప్పున నెలకు వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. మొత్తం ఐదు నెలల కాలం నకు నియామకం చేయబడునని తెలిపారు. ఎంపిక చేసిన వారికి ఈనెల 8వ తేదీన ఆర్డర్స్ ఇస్తారు. అర్హులైన అభ్యర్థులు అప్లికేషన్ ఎంఈఓ కార్యాలయం నందు ఐదవ తేదీ సాయంత్రంలోగా అందజేయాలన్నారు.

# 20 రోజుల్లోనే చైన్ స్నాచర్స్‌ను పట్టుకున్న ఎస్ఐ

కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డి.ఎస్.పి నాగరాజు, గిద్దలూరు సీఐ రామకోటయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై జె.నాగరాజు సిబ్బందితో కలిసి దొంగతనం జరిగిన 20 రోజుల్లోనే దొంగలను పట్టుకొని అరెస్టు చేసి వారి నుండి వస్తువులను స్వాధీనం చేసుకొని ఫిర్యాదుదారులకు అందజేసిన సంఘటన కొమరోలులో జరిగింది. స్థానిక సీఐ, కొమరోలు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గోనెపల్లె గ్రామానికి చెందిన ఏలూరు వెంకటసుబ్బమ్మ మెయిన్ రోడ్డుకు సమీపంలో ఉన్న బొప్పాయి తోట వద్ద కాయలు అమ్ముకుంటూ ఒంటరిగా కూర్చుని ఉండగా, గత నెల 11వ తేదీన బుక్కే సతీష్ నాయక్, మాడే ఆంజనేయులు నాయక్ ఇరువురు ఎస్ఫీల్డ్ బండి పై వెళుతూ ఒంటరిగా రోడ్డు పక్కనే కనిపించిన మహిళ మెడలో ఉన్న మూడు తులాల తాళిబొట్టు బంగారు సరుడు అపహరించుకొని వెళ్లగా, బాధితురాలు వెంకటసుబ్బమ్మ భర్త చిన్న సుబ్బయ్యతో కలిసి వెంటనే పోలీస్ స్టేషన్లో సమాచారం అందించగా, కేసు నమోదు చేసిన పోలీసులు పై అధికారుల ఆదేశాలు సహకారంతో,





వెంటనే ప్రత్యేక బృందాలుగా ఏర్పడి, పకడ్బందీగా ప్రణాళికను ఏర్పాటు చేసుకొని చైన్ స్నాచర్స్‌ను తాటిచెర్ల మోటు వద్ద సోమవారం నాడు అరెస్టు చేసి మంగళవారం కోర్టుగా అప్పగించినట్లు తెలియజేశారు. అరెస్ట్ అయిన ముద్దాయిలు ఇరువురు కడప జిల్లా కొలువుల్లు గ్రామపంచాయతీ గురుగుంపుతాండ గ్రామానికి చెందినవారని, ఫార్మసీ చదువుకొని, చదువుకునే సమయంలో రూమ్మేట్ అయిన గడ్డం కాశిరెడ్డితో స్నేహం కలిగి ఉండి, వివాహ అనంతరం ఖర్చులు ఎక్కువ కావడం అప్పిచ్చిన వారు అడుగుతుండటంతో, డబ్బు సంపాదించాలంటే సులువైన మార్గం దొంగతనమే అని ఎంచుకొని, అది కూడా శ్రీశైలం రోడ్డులో ఎక్కడైనా ఒంటరి మహిళలు దొరికినట్లైతే వారి వద్ద బంగారును దోచుకుని డబ్బు సంపాదిద్దామన్న లక్ష్యంతో దొంగతనానికి పాల్పడినట్లు తెలియజేశారు. సొమ్మును పోగొట్టుకున్న 20 రోజుల్లోనే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకుని అరెస్టు చేయడమే కాకుండా తమ వస్తువులను స్వాధీనం చేయడం పట్ల బాధితులు, మండల ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చైన్ స్నాచర్స్‌ను పట్టుకోవడంలో కృషిచేసిన పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్పి నాగరాజు అభినందించడం జరిగింది.

## పుల్లలచెరువుకు ఎనిమిది అకాడమిక్ పోస్టులు





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరానికి మొత్తం 8 అకాడమిక్ పోస్టులను మంజూరు చేసింది. ఇందులో ఎస్జిటి ఐదు, స్కూల్ అసిస్టెంట్ మూడు పోస్టులు ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారులు భాస్కరరావు, ఇందిరా ప్రసాద్ బుధవారం ప్రకటించారు. ఎస్జిటి పోస్టులు మంజూరు చేసిన పాఠశాలలు గాజులపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎం.ఎర్రబాలెం, సుద్ధ కురువతాండ, నరజాములతాండ, పిడికిటి వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా తెలిపారు.స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో మర్రివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్, ముటుకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్, హిందీ పోస్టులు మంజూరు అయ్యాయి. ఈ పోస్టులకు అర్హత గల డిఈడి, బిఈడి అభ్యర్థులు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను ఎం ఆర్ సి పుల్లల చెరువు లో సమర్పించాలని అధికారులు స్పష్టంగా తెలిపారు. గడువు తర్వాత అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని హెచ్చరించారు. మండలంలోని పాఠశాలల్లో బోధన నాణ్యతను పెంచడంలో ఈ కొత్త నియామకాలు కీలకంగా మారనున్నాయని విద్యాశాఖ పేర్కొంది.

## ఎమ్మెల్యే మాలకొండయ్య ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం



చీరాల మేజర్‌న్యూస్: చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో పట్టణ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంచీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగింది. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ మరి యు చీరాల అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే నాయకులకు దిశానిర్దేశం చేస్తూ, అందరూ సమన్వయంతో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ చైర్మన్ మించాల సాంబ శివరావు,చీరాల మున్సిపల్ వైస్ చైర్మన్ సుబ్బయ్య,చీరాల పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్,చీరాల పట్టణ మహిళ అధ్యక్షురాలు దర్శి నాగేంద్రమణి,చీరాల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు వేణు,యువత అధ్యక్షులు వంశీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు రియాజ్, మరి యు మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ విభాగాల నా యకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటికి మణికేశ్వరం గ్రామస్తుల వినతి



అద్దంకి, మేజర్‌న్యూస్: కొరిసపాడు మండలం ఎర్రబాలెం గ్రామంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయన ను అద్దంకి మండలం మనికేశ్వరం గ్రామస్తులు కలిశారు. మణికేశ్వరం గ్రామంలోని ఎస్సీ కాలనీలకు చెందిన దాదాపు 400మందికి, ముస్లిం వర్గానికి చెందిన 70 మందికి ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం నివాసం ఉంటున్న కాలనీలో అంతర్గత రోడ్లు మరమ్మతులు, మరుగు కాల్వలు లేకపోవడం, కొద్దిపాటి వర్షానికి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నివేశ స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా, మాధ్యూస్, రవీంద్ర, ప్రసాద్, బడావలి, బలరామి రెడ్డి తదితరులు ఉన్నారు.



## వికలాంగులు వెలుగు దివ్వెలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక వికలాంగులప్రత్యేక పాఠశాలలోబుధవారం రోజు 'అంతర్జాతీయ దివ్యాంగులదినోత్సవం' సందర్భంగా యువ ప్రగతి పథం సభ్యులు సొంత లినిధులతో కేక్ కొనుగులు చేసి బదిరుల నడుమ కేక్ కటింగ్ చేయించివారికి పంచిపెట్టి తదుపరి పండ్లు బ్రెడ్స్ బిస్కెట్స్, బేకరి ఐటమ్స్ అందివ్వడం జరిగినది. ఈ సంస్థ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పగిడి వేణుగోపాల్ మాట్లాడుతూ వికలాంగులు వెలుగు దివ్వెలు అంగ వైకల్యంతో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూమనం దరికీ స్ఫూర్తి నిస్తున్న దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయతవ్వాలి ప్రేమతో గౌరవించాలి అభిమానించాలి వారికి బాసటగానిలవాలి నీలుద్దాం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్ రెడ్డి, యువ ప్రగతి సభ్యులు రత్నం, పీరయ్య, కిషోర్, నాయబ్, సిద్దయ్య, సత్య సాయి, సమితి సభ్యులు వేణుగోపాల్ పాల్గొన్నారు

## అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కోసం దరఖాస్తుల ఆహ్వానం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్‌లకు అర్హత గల అభ్యర్డులు దరఖాస్తులకు పెట్టుకోవాలని మండల విద్యాశాఖధికారి బి.మస్తాన్ నాయక్ తెలిపారు. మండలంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్, తిమ్మాపురం నందు ఒక ఎస్‌జిటి పోస్ట్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బిసి చిన్నగుడిపాడు నందు ఒక ఎస్‌జిటి పోస్ట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వై.చెర్లోపల్లి నందు ఒక స్కూల్ అసిస్టెంట్.(పిఎస్) పోస్ట్‌లకు అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ లను మంజూరు చేయడం జరిగింది.. మెరిట్ ప్రాతిపతికంగా, తాత్కాలిక పద్ధతిలో నియమించడం జరుగుతుంది.స్కూల్ అసిస్టెంట్‌కు డిగ్రీ బిఈడితో పాటు టెట్‌అర్హత కలిగి ఉండాలి, సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఇంటర్, డిఈడితో పాటు టెట్ అర్హత కలిగి ఉండాలి. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు గౌరవ వేతనం క్రింద రూ.10వేలు స్కూల్ అసిస్టెన్స్ లకు రూ 12500లు ఇవ్వబడును.అర్హత గల అభ్యర్డులు అన్ని సర్టిఫికెట్స్‌లతో పాటు తమ అప్లికేషన్స్ ఈనెల 5వ తేదిన సాయంత్రం 5.గంటలలోపు మండల విద్యాశాఖధికారి, దోర్నాల కార్యాలయం నందు ఇవ్వాలని కోరారు.



## వివాహ వేడుకల్లో సర్పంచ్ బ్రహ్మారెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామంలోన కొదమల కాంతారావు జ్యోతి కుమార్తె షకీనా, గోన సౌలు సునీల్ కుమారి కుమారుడు ప్రభు కుమార్ వివాహ వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మ రెడ్డి పాల్గొని వధూవరులను దీవించారు. నీటి సంఘం అధ్యక్షులు కోటపాటి రమేష్ రెడ్డి, జయరాంరెడ్డి వెంకట రామిరెడ్డి, మునపాటి నారాయణ కాశు వెంకటరెడ్డి, కోటపాటి మనోహర్ రెడ్డి, గుమ్మ నాగరాజు, గుమ్మ నాగూరు ,సానికొమ్ము నారాయణ రెడ్డి, తా ళ్లూరు గురవయ్య, రాజబాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ శంకర విద్యాలయం 109వ వార్షికోత్సవ వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్:వేద, శాస్త్ర, స్మార్థ, గురుకుల పాఠశాలగా ప్రసిద్ధిగాంచిన బాపట్ల శ్రీ శంకర విద్యాలయం ఆధ్వర్యంలో, శ్రీ దత్తాత్రేయ స్వామి, జయంతి మహోత్సవాలు శ్రీ శంకర విద్యాలయం 109వ వార్షికో త్సవ ఆవిర్భావ వేడుకలు బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వార్షికోత్సవ సభ, విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు నిర్వహణలో ఉండే కార్యక్రమాలు గోపూజ, చతుర్వేద పారాయణం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు,సహస్రనామార్చ ,మంత్రపుష్పం ఈ మహోత్సవాలను విజయవంతం చేయడానికి భక్తులు, దాతలు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అందరూ హాజర య్యారు. బాపట్లలో ఇటువంటి ఆధ్యాత్మిక మహోత్సవాల ద్వారా ధర్మప్రచారం విస్తృతమవుతోందని నిర్వాహకులు తెలిపారు.

## తప్పు చేస్తే పదవి కాపాడుకోలేరు: ఎమ్మెల్యే ఉగ్ర



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టుతున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి దరి చేరాలని సంక్షేమ పథకాలలో నిర్లక్ష్యం చేసి తప్పు చేస్తే పదవి కాపాడుకోలేరు అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంగసాని లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే వారిని సహించబోమని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ చేరాలన్నది అధికారుల బాధ్యత అని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం జరిగితే సంబంధితులపై సస్పెన్షన్ సహా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం మంజూరు అయిందని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కనిగిరి వెళ్లే అవసరం లేకుండా మరణించిన వ్యక్తుల పోస్ట్‌మార్టం పామూరు ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.సింగిల్ విండో అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు మాట్లాడుతూ వారం రోజులలో వగ్గంపల్లి గ్రామంలో పెట్రోల్ బంకు ప్రారంభం కానుందని తెలిపారు. రాత్రి సమయంలో ప్రమాదాలు జరగకుండా గేదెలకు రేడియం స్టిక్కర్లు వేసే కార్యక్రమం చేపట్టినట్టు ఏ గ్రామానికి కావాలో తెలియజేస్తే స్టిక్కర్ పెయింట్ పంపిస్తామని చెప్పారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి మాట్లాడుతూ అయ్యన్నకోట గ్రామంలో ఇంటి నిర్మాణానికి సర్వే చేస్తున్న మహిళ ఉద్యోగిపై అధికార పార్టీకి చెందిన నాయకుడు దుర్వ్యవహారం చేయడం సభ్యసమాజం తలదించుకునే అంశమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యన్నకోట ఎంపీటీసీ రత్తమ్మ మాట్లాడుతూ రేషన్ బియ్యం సరఫరా సరిగా లేకపోవడం, స్మార్ట్ కార్డులు పూర్తిస్థాయిలో అందజేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్ వాసుదేవ రావు, ఎంపీడీవో బ్రహ్మయ్య, సీఐ ఎం శ్రీనివాసరావు, మండల పరిధిలోని పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | BAPATLA బాపట్ల



# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి భవిత కేంద్రం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమ మునకు స్థానిక సత్రంబడి ప్రధానోపాధ్యాయులు గర్నెపూడి శ్యామ్ కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి - 2 కె వి శ్రీనివాసరావు పాల్గొని ఆటపాటలలో మరియు సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు అన్ని రంగాలలో బాగా రాణిస్తున్నారని, వారికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తే ఇంకా వారు అభివృద్ధి చెందుతారని, పిల్లలకు ఏ సమస్యలు వున్నా తెలియజేసినట్లయితే నా వ్యక్తిగతంగా గానీ దాతల సహకారంతో గాని వారికి నా వంతు సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానని తెలియజేశారు. అద్దంకి భవితా కేంద్రం ఉమ్మడి ప్రకాశంలో మోడల్ కేంద్రంగా అభివృద్ధి చెందిందని, ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తున్నారని, దాతల సహకారం మరువలేనిదని తెలియజేశారు. కార్యక్రమంలో బెంగుళూరు లో నివాసముం టున్న కన్నెబోయిన శ్రీనివాసరావు, అనూరాధ దంపతులు ఏర్పాటు చేసిన రగ్గులు 25 మంది విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు యం ధనలక్ష్మి, జె. బాబురావు, జయకుమారి, ఐ.ఈ. డి.యెస్.యెస్. రామమోహన రెడ్డి, ఐ.ఈ.ఆర్.టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, సి. ఆర్. పి. గురవయ్య పాల్గొన్నారు.



## దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షణీయం: కిరణ్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించబడిందని బాపట్ల మండల న్యాయ సేవ అధికార సంస్థ ప్యానెల్ అడ్వకేట్ దగ్గుమల్లి కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 6వ అదనపు జిల్లా కోర్టు జడ్జి కే శ్యాంబాబు ఆదేశాల మేరకు పట్టణంలోనే మార్కెట్ వద్ద ఉన్న మున్సిపల్ ఎలిమెంటరీ హైస్కూల్ నందు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో దివ్యాంగులు 21 రకాలుగా గుర్తింపు పొందారని అన్నారు. దివ్యాంగుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని, ప్రతి సంస్థలో దివ్యాంగులకు సమాన అవకాశాల విధానం తప్పనిసరి అని భారత పునరావసమండలి చట్టం 1992 ద్వారా సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. అంగవైకల్యాన్ని చిన్నతనంలోని గుర్తిస్తే అంగవైకల్య తీవ్రతను తగ్గించవచ్చు అన్నారు. భవిత సెంటర్ కరుణ, పక్షుల ఉపాధ్యాయులు కాసింబాబు, మహబూబ్ సుభాని, ముక్తేశ్వర రావు, రేవతి తదితరులు పాల్గొన్నారు.



## పల్లె కోనలో రైతన్న మీకోసం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్:భట్టిప్రోలు మండల ప్రత్యేక అధికారి,జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా.బి.వేణు గోపాల్ నేతృత్వంలో మండల పరిధిలోని పల్లెకోన గ్రామంలో నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ రైతన్న మీ కోసం కార్యక్రమం యొక్క ఎజెండాను వివరించారు.ఇందులో భాగంగానే ఐదు సూత్రాల ప్రాతిపదికగా ఈ కార్యకమాన్ని డిజైన్ చేయటం జరిగిందని తెలిపారు.నీటి భద్రత,డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వం నుంచి మద్దతు వంటి వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని రానున్న అయిదు సంవత్సరాల్లో రైతును రాజుగా చేయగలిగేలా కార్యాచరణ రూపొందించటం జరిగిందని ఆయన అన్నారు.పాడి పరిశ్రమ పశుపోషణ రంగానికి కూ డా ప్రభుత్వం అండగా ఉంటుందని, రాష్ట్రాన్ని దేశంలోనే మంచి స్థాయికి తీసుకు వెళ్లేలా పౌల్ట్రీ పాలసీని ప్రవేశ పెడు తున్నట్టు తెలిపారు.పాడి రైతులకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని చెప్పారు.మండల వ్యవసాయ అధికారి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ,రైతన్న మీకోసం యొక్క ఐదు సూ త్రాలను క్లుప్తంగా వివరించారు. ప్రభుత్వం నుంచి రైతు లకు వచ్చే పంటనష్ట పరిహారం, గిట్టుబాటు ధర వంటి సదుపాయాలు కల్పిస్తూ ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

## డ్రగ్స్, సైబర్ క్రైమ్, లోన్ ఆప్స్, మ్యాట్రిమోనీ జోలికెళ్ళవద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కళాశాల బాపట్ల నందు బుధవారం ఈగల్ టీం మరియు శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు యాంటి ర్యాగింగ్, మాదకద్రవ్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ రాంబాబు మాట్లాడుతూ సీనియర్స్ అనేవారు జూనియర్స్ కు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ర్యాగింగ్ పేరుతో జూనియర్స్ ను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జూనియర్స్ అనే బేధం లేకుండా అందరూ కలిసిమెలిసి ఉం డాలని సూచించారు. సైబర్ క్రైమ్స్ వెబ్ సైట్ ద్వారా ఫోన్స్ ద్వారా మోసం చేసే అవకాశం ఉంటుందని అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మీ మొబైల్ కు అపరిచిత వ్యక్తులు మెసేజ్లు పంపి మీ బ్యాంకు ఖాతాలో ఉన్న సొమ్మును దోచుకునే అవకాశాలు ఉన్నాయని అందువలన అప్రమత్తంగా ఉండాలని ఏ మెసేజ్లు మొబైల్ కి వచ్చినా జాగ్రత్తగా వ్యవహరించి ఓపెన్ చేయాలని అన్నారు. అదేవిధంగా మ్యాట్రిమోనీ యాప్స్ డిజిటల్ అరెస్టులను నమ్మవద్దు ఎవరైనా మీకు ఫోన్ చేసి అరెస్టు చేసామని డిజిటల్ అరెస్ట్ అని తెలిపినట్లైతే వెంటనే మాకు సమాచారం అందించాలని తెలిపారు. డ్రగ్స్ అనే మహమ్మారి వైపు వెళ్లి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని డ్రగ్స్ వలన 60 ఏళ్ల జీవితం 30 ఏళ్ళకే నాశనం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి డి స్మిత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే కృపావతి , అసోసియేట్ ప్రొఫెసర్ రవి బాబు,విజయ కుమార్,ఈగల్ టీం,శక్తి టీం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ విద్యా దినోత్సవం



బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రపంచీకరణ వలన వ్యవసాయ విద్య ప్రాముఖ్యత మరింత పెరిగిందని, భారతీయ వ్యవసాయ రంగం మీద దీని ప్రభావం ఆశాజనకంగా ఉందని, అందుకే నేటి యువత వ్యవసాయ విద్య పట్ల ఆసక్తిని చూపిస్తున్నారని, ముఖ్యంగా విద్యార్థినులు ఈ కోర్సులో చేరి పట్టభద్రులవుతూ ఉన్నత ఉద్యోగాలను సాధిస్తున్నారని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి అన్నారు. భారతదేశ మాజీ కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం వ్యవసాయ కళాశాలలోని అగ్రిదీక్ష హాల్ లో నిర్వహించబడిన జాతీయ వ్యవసాయ విద్యా దినోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి ఆమె వివరిస్తూ అన్నదాతకు ఉపకరించడమే కాక భారత ఆర్థికాభివృద్ధికి తోడ్పడే వ్యవసాయ విద్యా ప్రమాణాల విషయంలో బాపట్ల వ్యవసాయ కళాశాల ముందంజలో ఉందన్నారు. వ్యవసాయ విస్తరణ విభాగాధిపతి, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ - 1 ప్రోగ్రాం అధికారి ప్రొఫెసర్ డా.ఎం.రమాదేవి వ్యవసాయ విద్య యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ వ్యవసాయ విద్యను అనుసరించడం గురించి విద్యార్థులతో సంభాషించారు. ఈ కార్యక్రమంలో బోధనా సిబ్బంది, ఈ.ఎల్.పి. జర్నలిజం విద్యార్థినులు, లయోలా పబ్లిక్ స్కూల్, సరస్వతి స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## మా చేతి వృత్తిని కబ్జా చేయవద్దంటూ నిరసన



బాపట్ల, మేజర్ న్యూస్: పూలే విగ్రహం వద్ద నాయి బ్రాహ్మణులు, బీసీ సంఘం నాయకులు బార్బర్ పని చేస్తూ కొంతసేపు మౌన నిరసన వ్యక్తం చేశారు. ప్రక్క రాష్ట్రాల వారు వేరే కులస్తులు మా చేతి వృత్తి పని కబ్జా చేయడం చాలా బాధాకరం అని తెలిపారు. బిసి బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పాల మురళి గౌడ్ మాట్లాడుతూ బీసీలు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని కనీసం కష్టపడి చేతి పని చేసుకుంటూ జీవనో సాగిస్తుంటే దానిని కూడా వేరే వారు కబ్జా చేసి మా నోటి కాడ కూడు తీయడం ఎంతవరకు న్యాయమన్నారు . కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల నాయకులు మాన్యం రవీంద్రనాథ్ నాయి బ్రాహ్మణ నాయకులు చేతివృత్తులవారు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: దివ్యాంగులను ప్రేమతో ఆదరించాలని వారిలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసి వారిని తీర్చేదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి జి .శేషు గోపాలం తెలిపారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిజాంపట్నంలోని ఉన్న భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలకా, నోట్స్ బుక్కులు ,పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సహిత విద్యా ఉపాధ్యా యుడు వేల్పుల విజయకుమార్, ఫిజియోథెరేపిస్ట్ పి సుబజ్జీ ప్రశాంత్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎస్తేరు రాణి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## భవిత సెంటర్లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష వారి ఆదేశానుసారం భట్టిప్రోలు మండలం విద్య శాఖ అధికారులు పులి లాజర్,నీలం దేవరాజుల ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం అద్దేపల్లి భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ 2 నీలం దేవరాజ్ పాల్గొని సాధారణ పిల్లల వలె విభిన్న ప్రతిభావంతులకు కూడా ప్రతిభా పాటవాలు ఉంటాయని ప్రతి తల్లిదండ్రులు గమనించి వారు అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈడి టీచర్ రత్నాకర్ ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ప్రపంచ దివ్యంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా విద్యార్థులకు బిస్కెట్లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవరాజ్ ప్రధానోపాధ్యాయులు ఎం రంగయ్య,సురేష్,నరసింహారావు, సుభాషిని మరియు ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## జరుగుమల్లిలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జరుగుమల్లిలో దివ్యాంగుల దినోత్సవ వేడుకలు తెలుగు మళ్లీ మేజర్ న్యూస్ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు స్థానిక భవిత కేంద్రంలో ఈ వేడుకలు నిర్వహించినట్టు మండల విద్యాశాఖ అధికారి బత్తుల నాగేంద్ర పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన దివ్యాంగుల వేడుకల్లో ఆయన మాట్లాడుతూ దివ్యాంగువ విద్యార్థులకు గల హక్కులు ప్రభుత్వ సదుపాయాల గురించి ఈ సందర్భంగా వివరించడం జరిగిందన్నారు. అనం తరం ఈ వేడుకలకు విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆట ల పోటీల్లో గెలుపొం దిన విజేతలకు బహుమతులు మండల విద్యా శాఖ అధికారి బి నాగేంద్ర వధన్ చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో నరసయ్య శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నిజాంపట్నం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బుక్ అందజేత



నిజాంపట్నం, మేజర్ న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిజాం పట్నం భవిత సెంటర్ నందు ప్రత్యేక అవసరాల గల విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపి వారికి సేవలు అందిస్తూ విధుల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచిన నిజాంపట్నం మండల సహిత విద్య ఉపాధ్యాయుడు వేల్పుల విజయ్ కుమార్ కి బుధవారం నిజాంపట్నం రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కాళేపల్లి గౌరీ శంకర్ మరియు సిద్ధాంతి వెంకటేశ్వరరావు 500 రూపాయల విలువ కలిగిన బుక్ ను బహుమతిగా అందజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## రైతు సేవా కేంద్రం ద్వారా ధాన్యాన్ని అమ్ముకోవాలి

రేపల్లె మేజర్ న్యూస్‌బీ రానున్న మూడు సీజన్లో రైతు సేవ కేంద్ర పరిధిలోని విజన్ యాక్షన్ ప్లాన్ రైతు సేవ కేంద్రం ద్వారా తెలుసుకోవాలని మండల ప్రత్యేక అధికారి సూర్యప్రకాష్ సూచించారు. బుధవారం మండలంలోని 17 రైతు సేవ కేంద్రాల్లో రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ

జిడిపి జీవీఏ పెరుగుదల గురించి రానున్న రోజుల్లో పంచ సూత్రాలు యొక్క అమలు గురించి రైతుల నుండి సేకరించి దాన్ని యాక్షన్ ప్లాన్ తయారు చేయడం కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విజన్ యాక్షన్ ప్లాన్ ప్రతి గ్రామంలో కూడా రైతు సేవ కేంద్ర సిబ్బంది ఈ యాక్షన్ ప్లాన్ ను తయారుచేసి మండల స్థాయి జిల్లా స్థాయి



వరకు కూడా పంపించి అమలుపరిచే విధానాల గురించి రైతులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మహేష్ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు సేవ కేంద్ర సిబ్బంది సూచనల మేరకు తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించాలని తద్వారా రైతులు పండించిన పంటకు మంచి ధర లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు, డిప్యూటీ ఎంపీడీవో వి వి డి వి ప్రసాద్ బాబు, పంచాయతీ కార్యదర్శి భాషా, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఉన్నత లక్ష్యాలకు వైకల్యం అడ్డుకాదు: శివాజీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉన్నత లక్ష్యాలను చేరుకోవటానికి వైకల్యం అడ్డు కాదని, విభిన్న ప్రతిభావంతులను సకలాంగులతో సమానంగా భావించి వారిలో మనోధైర్యం నింపాలని ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ శివాజీ గణేషన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా లైబ్రేరియన్ కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల్లోని ప్రతిభను గుర్తించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుత సమాజంలో విభిన్న ప్రతిభావంతులు సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారన్నారు. విభిన్న ప్రతిభావంతులు అందరూ దేవుడిచ్చిన గిఫ్ట్ పిల్లలని అన్నారు. ముందుగా కేక్ కటింగ్ చేసి, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు సిహెచ్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ జి కృష్ణమోహన్, ఇత్తడి కోటేశ్వరరావు, చీరాల ట్రెజరర్ షేక్ జిలాని, కిలారి గోపి, రామారావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ, పార్లమెంట్ అభివృద్ధిలో భాగమయ్యేలా జనసేన



భట్టిప్రోలు, మేజర్ న్యూస్: ప్రతి గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో అయిదుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు పార్టీ అధినేత, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటిం చడం అభినందనీయమని జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి సోమరౌతు అనూరాధ అన్నారు. బుధ వారం భట్టిప్రోలు విలేకరులతో ఆమె మాట్లాడు తూ కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ కమిటీ నియామకం జరగనున్నట్లు, ప్రతి కమిటీలో మహిళలకు స్థానం కల్పించే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశంతో జనసేన పార్టీ నాయకులు, శ్రేణులు తమ పంచా యతీల నుంచి పార్లమెంట్ నియోజ కవర్గం వరకూ అభివృద్ధిలో భాగం కావాలన్నట్టు ఆమె పేర్కొన్నారు. తమ ప్రాంత అభివృద్ధిలో, అక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో క్రియాశీలకంగా వ్యవహ రించేలా పార్టీ శ్రేణులను ముందుకు. తీసుకువెళ్లామని జనసేన పార్టీ అధ్య క్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేయటం జరిగిందన్నారు. జనసేన పార్టీ కమిటీల నిర్మాణంలో భాగంగా గ్రామ స్థాయిలో అయిదుగురు సభ్యులతో కమిటీని నియమించాలని, వారు గ్రామాభివృద్ధిలో భాగమయ్యేలా, అదే విధంగా మండల, అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల అభివృద్ధిపై ఆయా కమిటీలు దృష్టి కేంద్రీకరించేలా ముందుకు తీసుకువెళ్లాలనీ అధినేత తెలిపారన్నారు. బుధవారం ఉదయం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్యులతో పవన్ కళ్యాణ్ సమావేశమయ్యారనీ. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులపై సమీక్షించారనీ ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ జనసేన పొందిన నామినేటెడ్ పదవుల వివరాలను పరిశీలించారనీ. మిగిలిన పదవుల భర్తీపై సూచనలు చేసి, కూటమి ధర్మాన్ని అనుసరించి ముందుకు వెళ్లడంతోపాటు, పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేసినవారికి వివిధ దశల్లో గుర్తింపు, బాధ్యతలను అందించే దిశగా ప్రయాణిస్తున్నామనీ ఆయన పేర్కొన్నారని అనురాధ తెలిపారు. పార్టీ అంతర్గత వ్యవహారాలకు సంబంధి ంచి నెలకొనే అంశాలను పరిష్కరించేందుకు ఉద్దేశించిన కాన్ ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ విభాగాన్ని కేంద్ర కార్యాలయం నుంచే పర్యవేక్షించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారనీ, ఈ విభాగంలో 11 మంది వరకూ సభ్యులను నియమించాలని నిర్ణయించారనీ అనురాధ పేర్కొన్నారు. అయిదుగురు సభ్యులు ఉండే కమిటీలో తప్పనిసరిగా ఒకరు, గరిష్టంగా ఇద్దరు వీర మహిళలు సభ్యులుగా ఉండాలని, 11మంది సభ్యులు ఉండే కమిటీ ముగ్గురు వీర మహిళలకు స్థానం ఇస్తూ కమిటీలు ఉన్నారు.

## రైతు భరోసా కేంద్రంలో 'రైతన్న మీ కోసం'



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పాపాయిపాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'రైతన్న మీ కోసం' అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతులకు వ్యవసాయ శాఖ అధికా రులు, అగ్రికల్చర్ కాలేజీ విద్యార్థులు పంటల సంరక్షణ, ఎరువులు– విత్తనాల విని యోగం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా కేంద్రాల సేవలు, పంటల బీమా, పెట్టుబడి సాయం వంటి పథకాలు అన్నదా తలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రైతుల సమస్యలు విన్న వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం రైతులకు సంపూర్ణ భరోసాగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్, ఏఎంసి ఛైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, వేటపాలెం ఏవో సరిత, పాపాయిపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పులి వెంకటనారాయణ, అధికారులు, కూటమి నాయకులు, రైతులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీకే ఛారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: విద్యార్థులను క్రీడారంగం పట్ల ప్రోత్సహిస్తున్న జీవీకే చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు బుధవారం జీవికె చారిటబుల్ ట్రస్ట్ వారి సౌజన్యంతో పట్టణంలోని 22వ వార్డులో గల తేజ నగర్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాల ( బాలురు) నందు కొక్కిలిగడ్డ పుష్పావతి జ్ఞాపకార్థం కొక్కిలిగడ్డ మీరా సాహెబ్ వారి కుమారులు కొక్కిలిగడ్డ నరేష్ , వెం కటేశ్వర్లు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడారంగం పట్ల మక్కువ చూపి క్రీడారంగంలో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని దానికి అనుకూలంగా ప్రతి విద్యార్థి క్రీడారంగం పట్ల మక్కువ చూపాలని సూచిం చారు. అనంతరం పాఠశాలకు కావలసిన 1 హెచ్ పి మోటారు 10 ఎల్ఈడి ట్యూబ్ లైట్స్ స్కూల్ కి అనగాని శివప్రసాద్ అందజేశారు. మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొప్పనాతి రాజశేఖర్ విద్యార్థులకు కావలసిన షూస్ అం దజేస్తానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయ కులు దండుప్రోలు పిచ్చయ్య 50వేల రూపా యలు పాఠశాల వనరులకు సహాయం అందజే శారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ ప్రసాద్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు దాత లు అందిస్తున్న సహాయ సహకారాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జయకు మార్, క్రీడా ఉపాధ్యాయులు లక్ష్మీనరసింహా రావు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## జల రక్షలో ఎంపిడివో

కొమరోలు, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జల రక్ష మాసంగా డిసెంబర్ మాసాన్ని ప్రకటించినందున అందులో భాగంగా బుధవారం నాడు మండలంలోని ఆయా గ్రామాలలో స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం చేపట్టిన పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామాలలోని వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించి, ట్యాంక్ ను నీటితో నింపి, నీటిని క్లోరినేషన్ చేయించి, ఆ నీటిని పరీక్షలు చేయించడం జరిగింది. అలాగే పరిసర ప్రాంతాలలో పారిశుధ్య ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపుమేరకు అన్ని గ్రామ పంచాయతీలలో పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు రక్షిత మంచి నీటిని ఎక్కడ కలుషితం కాకుండా, దుర్వినియోగం చేయకుండా జల రక్ష మాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



## రైతుల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా రైతన్న మీకోసం

అద్దంకి, మేజర్‌న్యూస్: రైతుల తలసరి ఆదాయం పెం చడమే లక్ష్యం గా రైతన్నా మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఎఫ్రాయిము తెలిపారు. మండలంలోని సింగరకొం డపాలెం గ్రామంలో నిర్వహించిన రైతు సేవా కేంద్ర స్థాయి వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పంచ సూత్రాల పాత్ర ఎంతో విలువైంది అని తెలిపారు. కార్యక్ర మంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులు సాగు ఖర్చులు తగ్గించడం, అధిక ఆదాయం పొందే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రసాయనిక ఎరువులు మరియు పురుగుమందులు వాడటం వలన సాగు ఖర్చులు పెరిగి భూమి ఆరోగ్యం , ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. ఈ రబీ నుండి 2026 ఖరీఫ్ మరియు రబీ పంటల ప్రణాళిక సిద్ధం చేసారు. కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి, స్వాములు, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యూష, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అనగాని సారథ్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాల అమలును, జరుగుతున్న అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వ ర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి ఎస్) అన్నారు. బుధవారం నియో జకవర్గ టీడీపీ కార్యాలయం లో పట్టణ వార్డ్ కమిటీ నాయ కులతో సమావేశం పట్టణ పార్టీ అధ్యక్షులు మేక రామ కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఎస్ మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ న్యాయం చేస్తుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గాని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం ధ్యేయమని, గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యులు జీవీ నాగేశ్వరరావు, గోగినేని పట్టాభి రామారావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉంచాలి: ఎస్పీ

సూర్య ప్రతినిధి బాపట్ల : రౌడీ షీటర్లు నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో మెలగాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్, ఐపీఎస్ హెచ్చరించారు. బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి జిల్లాలోని పోలీసు అధికారులతో ఆయన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పరిధిలోని పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తులు నేరప్రవృత్తి విడనాడి సత్ప్రవర్తనతో సమాజంలో మెలగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు ఎంతమంది ఉన్నారు, వారు ఏ నేరాలకు పాల్పడటంతో రౌడీ షీట్లు తెరవబడ్డాయి, వారిలో ఎంతమంది సత్ప్రవర్తనతో ఉన్నారు, ఎంతమంది చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశముంది, వారి జీవన విధానం, ఎక్కడ నివాసముంటున్నారు, సత్ప్రవర్తన కోసం




నిర్వహించే కౌన్సెలింగ్‌కు వారు హాజరవుతున్నారా లేదా, హాజరుకాకుంటే కారణం ఏమిటి, ఆ సమయంలో వారు ఎక్కడ ఉన్నారు వంటి విషయాలను గురించి ఎస్పీ ఆరా తీశారు. జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణం కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ ముఖ్య కర్తవ్యమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా పోలీసు అధికారులు తమ స్టేషన్ల పరిధిలో ఉన్న పాత నేరస్థులు, చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. వారు గతంలో ఎటువంటి నేరాలకు పాల్పడ్డారు, ప్రస్తుతం వారి జీవన విధానం ఎలా ఉందో తెలుసుకోవాలని, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై దృష్టి సారించాలని తెలిపారు. వారు ఎటువంటి వ్యక్తులను కలుస్తున్నారు, వారికి ఏదైనా చరిత్ర ఉన్నదనే అంశాలను కూడా విశ్లేషించాలన్నారు.

ఏదైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడతారు, లేదా పాల్పడే అవకాశం ఉందని ముందస్తు సమాచారం తెలిస్తే వెంటనే వారికి తగిన కౌన్సెలింగ్ నిర్వహించి, వారు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనకుండా ముందస్తు చర్యలలో భాగంగా బైండోవర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎం.డి. మోయిన్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఎస్.బి., డిసిఆర్బి సిఐలు, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: దేశానికి రైతులే వెన్నుముక అని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఆర్ డి ఓ గ్లోరియా అన్నారు కర్లపాలెం మండలం పేరలి రైతు భరోసా కేంద్రంలో రైతన్న కోసం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్లోరియా మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ,తక్కువ వడ్డీకి రుణాలు, రైతు కిసాన్,రైతన్న కోసం వంటి సంక్షేమ పథకాలు అందించడం ద్వారా రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం పాటుపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ షాకిర్ పాషా,ఆర్ ఐ మాధవ కిరణ్ ,డి పి ఎం హుస్సేన్, ప్రకృతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ ,వ్యవసాయాధికారి సుమంత్ కుమార్,మోహిద్దీన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు



## జడ్పీ హైస్కూలులో ఉపాధ్యాయుల క్రీడల పోటీలు ప్రారంభం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు మండల స్థాయి క్రీడల పోటీలు నిర్వహించారు. మెన్ ఉపాధ్యాయులకు క్రికెట్, ఉమెన్ ఉపాధ్యాయులకు త్రోబాల్ ఆటలను ఈ సందర్భంలో నిర్వహించారు.పోటీలను మండల విద్యాశాఖ అధికారి జె. వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. దీప్తి త్రోబాల్ పోటీలను ప్రారంభించారు. మండలం లోని వివిధ పాఠశాలలకు చెందిన 55 మంది ఉపాధ్యాయులు ఈ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లు రాబోయే చీరాల డివిజన్ స్థాయి పోటీలలో పాల్గొంటారని మండల కో%-%ఆర్డినేటర్ జె. దేవబిక్షం తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి దరఖాస్తులు

అద్దంకి, మేజర్‌న్యూస్: 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను మండలంలోని ఉన్నత పాఠశాలల్లో అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ల నియామకానికి గాను అర్హులయిన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ లోగా అద్దంకి విద్యా వనరుల కేంద్రం నందు దరఖాస్తులు సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారులు డి.గంగాధర రావు మరియు కె.వి.శ్రీనివాసరావు తెలిపారు. అద్దంకి మండలంలోని ఉప్పలపాడు ఎంపీయూపీఎస్ నందు స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ పోస్ట్ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటి మెరిట్ ఆధారంగా ఎంపికలు చేస్తారనీ, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఎంపికయిన అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లు 5 నెలల పాటు పనిచేయాల్సి ఉంటుందనీ, ఈ పోస్టులు పూర్తి తాత్కాలికం మాత్రమే నని అన్నారు. నెలకు 12,500 రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తారని తెలిపారు. ఎంపికయినవారు ఈనెల ఎనిమిదో తేదీ నుండి వచ్చే ఏడాది మే 7వ తారీకు వరకు అనగా 5 నెలల పాటు పాఠశాలల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హతగల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. మీ అకాడమిక్, ప్రొఫెషనల్ క్వాలిఫికేషన్ కి సంబంధించిన, నేటివిటీ సర్టిఫికెట్, ఆధార్, మరియు ఒక ఫోటో తో దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. పూర్తి వివరాలకు మండల విద్యాశాఖ అధికారి -2 కేవీ శ్రీనివాస రావు (9885533610) ను సంప్రదించాలన్నారు.

## శ్రీకృష్ణ దివ్యాంగుల అధ్యక్షుడిగా వెంకటేశ్వరరావు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం నిజాంపట్నం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిజాంపట్నం శ్రీకృష్ణ దివ్యాంగుల ఐక్యత సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్ కన్సర్వేటర్ మోపిదేవి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణ దివ్యాంగుల ఐక్య సంఘం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నూతన అధ్యక్షుని ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకృష్ణ నూతన దివ్యాంగుల నూతన అధ్యక్షునిగా కొక్కిలిగడ్డ వెంకటేశ్వరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండు రోజులు కిందట దివ్యాంగులకు బాపట్లలో నిర్వహించిన ఆటల పోటీలలో నిజాంపట్నం



జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు కే. సాయిచరణ్ లాంగ్ జంపులో మొదటి స్థానం, చైతన్య హై జంప్లో ద్వితీయ స్థానం సాధించారు. వీరిరువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే .గౌరీశంకర్, శ్రీకృష్ణ దివ్యాంగుల ఐక్యత సంఘం మాజీ అధ్యక్షులు పీత నాగార్జున, మండల స్థాయి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో 6జి రీసెర్చ్ సెంటర్ ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలోని ఈసీఈ విభాగమునందు బహుళ జాతి సంస్థ అయిన హేచినాయిక్స్ ఆధ్వర్యంలో పరస్పర అంగీకారముతో రీసెర్చ్ సెంటర్ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో హేచినాయిక్స్ సంస్థ ప్రతినిధులు, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ పాలకవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్ , ఈసీఈ విభాగాధిపతి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమమును ఉద్దేశించి హెచ్చినోయిస్ సంస్థ ప్రధాన అధిపతి అయిన హర గోవింద ప్రసాద్ బన్సాల్ మాట్లాడుతూ భవిష్యత్తులో 6జి సాంకేతికత ప్రతి ఒక్క రంగంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రసంగించినారు.ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఇలాంటి రీసెర్చ్ సెంటర్ అనేది నెలకొల్పడం ప్రప్రథమం అని ప్రసంగించినారు. ఈ లాంటి ప్రయోగశాలలు మా కళాశాలకు గుర్తింపుతో పాటు నూతన సాంకేతిక ఒరవడిని అందిపుచ్చుకోడానికి ఎంతో అవసరం అని తెలిపారుసెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ 6జి సాంకేతిక అనేది అధ్యాపకులు, విద్యార్థులు వివిధ ప్రాజెక్ట్ రూపకల్పన, వివిధ రంగాలకు అనుసంధానము చేయడంలో ఎంతో ఉపయోగపకరంగా ఉంటు ందని తెలియజేసినారు. ఈ కార్యక్రమందు ఈసీఈ విభాగ సిబ్బంది, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: తక్కువ ఖర్చులు ,నాణ్యమైన దిగుబడులు ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యమని ఐ సి ఆర్ పి శామ్యూల్ అన్నారు.కర్లపాలెం మండలం చింతాయ పాలెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఆదాయం పెరగడం కోసం రైతన్న కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శామ్యూల్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాలు వాడడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడడం తో పాటు భూమి కూడా కలుషితం అవుతుందన్నారు.సేంద్రీయ వ్యవసాయం ఎంతో మేలు అన్నారు.కషాయాలు,ఆవు పేడతో పండించిన పంటలు తక్కువ ఖర్చులతో పాటు నాణ్యమైన దిగుబడులతో పాటు అధిక ఆదాయం రైతులకు వస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లక్ష్మీ,రైతులు పాల్గొన్నారు.



## జరుగుమల్లిలో రైతన్న మీ కోసం

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: జరుగుమల్లి రైతు సేవా కేంద్రంలో రైతన్న మీకోసం హనాలబుల్ చీఫ్ మినిస్టర్ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం వికర్షణ కార్యక్రమం లైవ్ చేపట్టినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ గ్రామ వ్యవసాయ నాయకులు ప్రభుత్వం నిర్ణయించిన పంచ సూత్రాలు సంబంధించిన సమగ్ర ప్రణాళికలు వ్యవసాయం అనుబంధ ధనంతో తయారు చేసిన రైతులకు అవగాహన కల్పించి వారి సమస్యను పొందుపరచాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంకు తాసిల్దార్ పి.మురళి, ఎంపీడీవో ఎంవి రమణమూర్తి పాల్గొన్నారు.



## రైతు సేవా కేంద్రాల్లో 'రైతన్నా మీకోసం' ప్రజా వేదిక

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ముందుగా ముఖ్య మంత్రి సందేశాన్ని రైతులకు టీవీల ద్వారా చూపించి, రైతులకు వ్యవసాయం లాభసటిగా కావాలంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతం డ్రిప్ ఇరిగేషన్‌తో తక్కువ నీటితో అధిక దిగుబడి సాధ్యం వ్యవసాయం టెక్నాలజీ. అనుసంధానంతో రైతుల ఆదాయం పెంపే లక్ష్యం. రైతు ఆదాయం పెంపు దిశగా ప్రకృతి వ్యవసాయం కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. పంచ సూత్రాల లక్ష్యం నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసీసింగ్, ప్రభుత్వం మద్దతూ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, పశు సంవర్ధక సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## గణపవరంలో గ్రామ సభ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ ఉపాధి హామీ గ్రామీణ పథకం 2026-27 కు సంబంధించి పనుల గుర్తింపు కొరకు కర్లపాలెం మండలం గణపవరం గ్రామములో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు,డిప్యూటీ ఎంపీడీఓ ఐనంపూడి శ్రీనివాసరావు, మండల సచివాలయాల అధికారి డి. పద్మావతి ,ఏపీఓ శ్యామ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లమూడిలో రైతన్న మీకోసం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో బుధవారం ముఖ్యమంత్రి పాల్గొన్న "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని రైతులకు టీవీలు ద్వారా వీక్షణా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని బండ్లమూడి గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో చీమకుర్తి వ్యవసాయ అధికారి డి.వి భాస్కర్ పాల్గొని దాన్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినటువంటి పంచ సూత్రాలు గురించి వివరించడం జరిగింది. నీటి భద్రత రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసుకోవాలని తర్వాత సమర్ధ నీటి నిర్వహణతో అన్ని ప్రాజెక్టులు నింపుతామని మరియు డిమాండ్ ఆధారిత పంటలు, సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంట మార్పిడి పాటించాలని రాగులు ,జొన్నలు చిరుధాన్యాలు సాగు మరింత పెంచాలని తెలియజేశారు. అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతుకు తిరుగొన్నదని అందుకే అగ్రి టెక్నో ప్రోత్సహిస్తున్న, పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని ప్రభుత్వం నుంచి మద్దతు రైతులకు పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒకరికి రూ.14 వేలు చొప్పున రైతులు ఖాతా నందు జమ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రైతులతో చర్చించి రాబోయే రభి 2025 మరియు వచ్చే ఏడాది ఖరీఫ్ 2026, రభి 2026 -27 లకు ప్రణాళికలు తయారు చేశారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, మరియు రైతులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల చట్టంపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పరిష్కరించుకొని బుధవారం కనిగిరి పట్టణం నందుగల ఎస్‌కె ఆర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమ పాఠశాల నందు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్,న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదు అనే విషయం పట్ల సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో, ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైకల్యం అడ్డురాదని తెలిపారు.దివ్యాంగులకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కులను పొందుపరిచారని చట్టంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు న్యాయసేవాధికారసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో రాణిస్తున్న దివ్యాంగులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరాలు కల దివ్యాంగులు సమాజంలోని అన్ని రంగాలలో ప్రతిభ పాఠవాలు చూపిస్తూ అన్ని రంగాలలో ముందుకు రాణిస్తున్నారని ఎంఈఓ -2 దినేష్ కుమార్ అన్నాడు సంతమాగులూరు లోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులుగా అన్ని రంగాలలో వారు ప్రతిభ కనబరుస్తున్నారని ప్రభుత్వం చేపడుతున్న సహకార పథకాలను అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.







# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్ట్

**10 లక్షల విలువైన 11 బైక్‌లు స్వాధీనం**

**బైక్ దొంగల అరెస్ట్‌తో దొంగతనాలకు చెక్**

**పుల్లలచెరువు పోలీసుల సమష్టి కృషికి జిల్లా ఎస్పీ అభినందనలు**

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలో వరుసగా జరుగుతున్న బైక్ దొంగతనాలతో బెంబేలెత్తిన ప్రజలకు పుల్లలచెరువు పోలీసులు పెద్ద ఊరట కలిగించారు. ఏ బైక్ ఎప్పుడెప్పుడు కనిపించకుండా పోతుందో అన్న భయభ్రాంతులకు తెరదిస్తూ దర్యాప్తు ద్వారా దొంగలను పట్టుకుని 10 లక్షల విలువైన 11 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాహనాల రికవరీతో బాధితుల్లో సంతోషం వెల్లివిరుస్తోంది. పాతచేరువు తండాకు చెందిన మూడవత్ లక్ష్మా నాయక్ మోటార్ సైకిల్ బస్టాండ్‌లో దొంగిలించబడిన స్ప్లెండర్ ప్లస్ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకోవడంతో వరుస దొంగతనాల గుట్టు ఛేదనకు దారితీసింది. సీసీ కెమెరా ఫుటేజ్, నేరస్థుల కదలికలు, కాల్ డేటా మూడు అంశాలు కలిసి పోలీసులు దొంగల వరకు చేరుకునేలా చేశాయని మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. మంగళవారం తెల్లవారు జామున ముటుకుల శివారులో పోలీసులు నిర్వహించిన ఆపరేషన్‌లో పల్నాడు జిల్లా గణేష్‌పాలెంకు చెందిన ఇద్దరు సోదరులు చొప్పరపు వేణు (20)చొప్పరపు సన్నీ (25) అదుపులోకి వచ్చారు. రాత్రివేళ నిర్మానుష్య ప్రాంతాలు, గ్రామాల మధ్య రహదారులు, బస్టాండ్లను టార్గెట్ చేస్తూ బైక్‌లు ఎత్తుకెళ్లడం వీరి పద్ధతని పోలీసులు తెలిపారు. దొంగతనం చేసిన తర్వాత నంబర్ ప్లేట్ మార్చడం, కొన్ని బైక్‌లను విడి భాగాలుగా అమ్మడం, మరికొన్నింటిని మొబైల్ ఫోన్లకు ఎక్స్ఛేంజ్ చేయడం వంటి పద్ధతులు వీరివని విచారణలో వెల్లడైంద న్నారు. పోలీసులు రికవరీలో పల్సర్, షైన్, గ్లామర్, స్ప్లెండర్, హెచ్‌ఎఫ్ డీలక్స్ మోడళ్ల బైక్‌లు ఎక్కువగా ఉండటం గమనార్హం. పుల్లలచెరువు, యర్రగొండ పాలెం, దొనకొండ, మార్కాపురం రూరల్‌తో పాటు పిడుగురాళ్ల, నాగార్జునసాగర్, కారంపూడి, పాత గుంటూరు నుంచి ఈ వాహనాలు దొంగతనానికి గురయ్యాయిని ఆయన తెలిపారు.

**దర్యాప్తులో బృందం పాత్ర ప్రశంసనీయం**

ఈ దర్యాప్తు మొత్తం యర్రగొండపాలెం సిఐ కె.అజయ్ కుమార్ పర్యవేక్షణలో సాగగా, ఎస్సై సంపత్ కుమార్ నేతృత్వంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్స్ అరుణ్ కుమార్, వీరాంజనేయులు, వేణు, కాశిబాబు, సత్యనారాయణల బృందం దర్యాప్తును చురుకుగా పూర్తి చేసింది. ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మరియు మార్కాపురం డీఎస్పీ నాగరాజు బృందాన్ని అభినందిస్తూ, ఇటువంటి నేరాలను పూర్తగా అణచివేయాలనే దిశగా మరింత కృషి చేయాలని సూచించారు.

**పోలీసులపై నమ్మకం....ప్రజల్లో విశ్వాసం**

గ్రామాలలో గత కొంతకాలంగా రాత్రిళ్లు బైక్‌ల భద్రతపై ఉన్న భయాలు ఈ అరెస్ట్‌తో తగ్గిపోయాయని స్థానికులు వెల్లడించారు. పోలీసుల చురుకుదనంతో ప్రభుత్వ యంత్రాంగంపై విశ్వాసం మరింత పెరిగిందని వారు అభిప్రాయపడ్డారు. ఇప్పుడు వాహనాలు నిర్భయంగా ఉంచవచ్చన్న భావన గ్రామాల్లో కనిపిస్తోంది.

# పేదల అభివృద్ధి లక్ష్యంగా వెలుగు సమీక్ష

**రుణాలు అందజేయడంలో పారదర్శకతపై దృష్టి సారించాలి: ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ ఆడిటోరియంలో డి ఆర్ డి ఎ వెలుగు శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.జిల్లా డిఆర్డిఎ పిడీ టి.నారాయణ వెలుగు శాఖ ఐదు మండలాల ఎపియం లను హెచ్చరించారు.పనితీరుపై ఆరా తీశారు.పని పట్ల శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు.సమీక్ష సమావేశంలో మాట్లాడిన ఎరిక్షన్ బాబు నియోజకవర్గంలో ఉన్న బడుగు, బలహీన, పేద వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలు ప్రతి అర్హులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్థాయి మహిళా సంఘాలు, డ్వాక్రా సమూహాలకు మరింత బలోపేతం చేస్తూ వారూ ఆర్థికంగ బలపడేలా అనుకూలంగా రుణాలు పంపిణీ చేయాలని సూచించారు.ప్రజలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, లబ్ధిదారుల చేరికను పెంచాలని ఆయన స్పష్టం చేశారు. రుణాల మంజూరులో పారదర్శకత, వేగం, అర్హుల ఎంపికలో నిష్పక్షపాత వైఖరి అనివార్యమని పేర్కొన్నారు. సమీక్ష కార్యక్రమంలో వెలుగు, డ్వాక్రా అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, విఓఎలు పాల్గొన్నారు. స్థానిక సమస్యలు, రుణాల జాబితాలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చలు జరిగాయి.

# రైతుల పంట రక్షణ ప్రభుత్వ భరోసా



పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి రైతు పండించిన పంటను రక్షించడానికి కట్టుబడి ఉందని కానీ ఆ పంటను కొనుగోలు చేయించుకునేందుకు ఈ క్రాప్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వగ్గంపల్లి పంచాయతీ కార్యాలయంలో రైతన్న మీకోసం గ్రామ వ్యవసాయ ప్రణాళిక సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రతి ఒక్కరికి చేరవేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు ఎంపీడీవో బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ ఏడిఏ జైన్ లుద్దీన్, సీఐ ఎం. శ్రీనివాసరావు, ఆర్ఐ అజయ్ కుమార్, విఏఏ మనిషా,బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, పువ్వాడి రామారావు, గుంటుపల్లి శ్రీనివాసులు, చుంచు కొండయ్య, బైరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, దేవన బోయిన సుబ్బయ్య, రెక్కల రమణారెడ్డి, పాలపర్తి వెంకటేశ్వర్లు, మెడబలిమి వెంకట్రావు, బత్తల సత్యం, ఎలికా నాగశేషులు, అబ్రహం లింకన్, విష్ణు ప్రియ, బద్దిపూడి మార్కు, పారా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదుమూడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రభుత్వం స్కూల్‌అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్ సబ్జెక్టుకు అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ పోస్టును తాత్కాలిక పద్ధతిన మంజూరు చేసింది. ఎంపికైన వారికి నెలకు రూ. 12500 లను గౌరవ వేతనంగా చెల్లిస్తారు.ఎంపికైన వారు 5 నెలల పాటు అనగా ఏప్రిల్ 2026 వరకు కొనసాగనున్నారు. అకడమిక్ ఇన్ స్ట్రక్టర్ నియామకంలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. అర్హత కలిగిన వారు ఈ నెల 5వ తేదిలోపు నాగులుప్పలపాడు మండల విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో సరియైన ధృవ పత్రాలతో దరఖాస్తులు సమర్పించవలసిన దిగా తెలిపారు. పూర్తి వివరాలకు మండల విద్యా శాఖాదికారి వారికార్యాలయంలో సంప్రదించవలసి నదిగా తెలిపారు.

# మనోధైర్యంతో ముందుకు సాగితే ఏదైనా సాధించవచ్చు





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతిభావంతులు మనోధైర్యంతో ముందుకు సాగితే ఎంతటి అపజయాన్నైనా విజయంగా మార్చుకోవచ్చని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి చిక్కాల మణిలాల్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రేపల్లె పట్టణంలో విశ్వశాంతి స్కూల్లో అరుణ శ్రీ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో జరిగినా కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు కే.గౌరీ శంకర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మణిలాల్ దివ్యాంగుల సంఘం రాష్ట్రకార్యదర్శి నీలా.జోజిబాబులు మాట్లాడుతూ అంగవైకల్యంతో ఎన్నో అవరోధాలను కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ ముందుకు వెళుతున్నా దివ్యాంగులకు అని సందర్భాల్లో అండగా ఉంటామని అన్నారు,దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకెళ్లాలని ప్రపంచవ్యాప్తంగా అనేకమంది మేధావులు ఒలింపిక్స్ నుంచి తదితర విభాగాల్లో దూసుకుపోతున్నారని అన్నారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెన్షన్ పెంపుదల చేయటం అనేకమందికి దివ్యాంగులకు ఉపయోగకరమని అన్నారు.అర్హులైన అందరికీ అంత్యోదయ కార్డుల ఇవ్వాలనీ ఈ కాలంలో తొలగించిన పెన్షన్లు పునరుద్ధించాలనీ కోరారు.కొత్త పెన్షన్స్ వెంటనే అర్హులైన అందరికీ ఇవ్వాలనీ ఆర్థిక భరోసా కల్పించేలాగా దివ్యాంగులకు రేపల్లె పట్టణంలో మున్సిపల్ షాపులు కేటాయించాలన్నారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చే దాంట్లో దివ్యాంగులకు ప్రాధాన్యత కల్పించాలనీ కోరారు. దివ్యాంగుల సమస్యల మీద అండగా నిలబడతామని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ నిరంజన్ కు అందచేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ శ్రీ వికాంగుల సంఘం అధ్యక్షులు జి.మురళి,కార్యదర్శి జి.కృష్ణ మాస్టారు, తెలుగుదేశం పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు ఎం.రామకృష్ణ,సంఘ సభ్యులు స్టాలిన్,నసీమా, ఆర్టీసీ అధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం వర్క్‌షాపు గ్రామసభ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని యం.నిడమనూరు గ్రామంలో బుధవారం రైతన్న మీకోసం వర్క్ షాప్ గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒంగోలు వ్యవసాయ సహాయకులు బి.రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 29 వరకు రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. బుధవారం గ్రామస్థాయిలో రానున్న సీజన్లో తుది ప్రణాళికను తయారు చేయుటకు రైతులతో అన్ని గ్రామాలలో రైతన్న మీకోసం వర్క్ షాపు గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులు వీక్షించుటకు అన్ని గ్రామాల రైతుల సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి యుగంధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వి.సుభాషిణి, మార్క్ ఫెడ్ డిఎం యం.హరికృష్ణ తదితరులు పాల్గొని స్థూల ఆదాయాన్ని పెంచుటకు అవసరమైన సాంకేతిక సలహాలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి డాక్టర్ ధనలక్ష్మి, ఆత్మ బిటిఎం కృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు భరత్ కుమార్, ఎంపీఈవో శ్రావణి, గ్రామ రెవెన్యూ అధికారి మహేశ్వం రావు, పలువురు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## యువకుడ్ని కాపాడిన రైల్వే గేట్ ఉమెన్

చీరాల, మేజర్‌న్యూస్: రైలు పట్టాలపై ఆత్మహత్యయత్నానికి పాల్పడుతున్న ఓ యువకుడిని రైల్వే గేట్ మెన్ గా డ్యూటీ చేస్తున్న రైల్వే మహిళా ఉద్యోగి కాపాడిన సంఘటన చీరాల పట్టణంలోని కారంచేడు రైల్వే గేట్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. ఉదయం పదిన్నర గంటల సమయంలో వాడరేవుకు చెందిన వాకా వెంకటేశ్వర్లు అనే యువకుడు రైలు పట్టాల మీద పడుకోని ఆత్మహత్యయత్నానికి యత్నించారు. ఇది గమనించిన రైల్వే ట్రాక్ దాటుతున్న స్థానికులు గేట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగికి తెలిపారు. దింతో హుటాహుటిన ఆమె ఆ యువకుడి వద్ద వెళ్లి యువకుడిని రక్షించి రైలు పట్టాల మీద నుండి బయటకు తీసుకువచ్చింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు.

## 'రైతన్నా మీకోసం' వీక్షిస్తున్న మండల నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వారం రోజులుగా నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమం బుధవారం నాడు ముగింపు కార్యక్రమంతో పూర్తి అయింది అని మండల వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్ల రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి రైతులతో ముచ్చటించిన ప్రత్యక్ష ప్రసారాన్ని మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో అభ్యుదయ రైతులు, స్థానిక నేతల సమక్షంలో టెలివిజన్ ద్వారా వీక్షించడం జరిగినది. హాజీపురం రైతు సేవ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ముప్పలపాడు సొసైటీ చైర్మన్ కుందూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పలు పథకాలను, రాయితీలను వినియోగించుకుంటూ రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే పంచ సూత్రాల ఆచరణతో రైతులకు వ్యవసాయం లాభసాటి కావాలి అనే ఉద్దేశంతోనే రైతన్న మీకోసం కార్యక్రమాలు అన్ని గ్రామాలలో నిర్వహించడం జరిగినది అని తిమ్మారెడ్డిపల్లి, హనుమంతపురం కార్యక్రమాలలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ముక్కు శ్రీనివాసరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, మురహరి నరసయ్య, కూడలి దశరథ, పలు వురు నాయకులు, ఏఈఓ గోపికృష్ణ, రైతు సేవ కేంద్ర సిబ్బంది, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రైతు ఆదాయం పెంపే లక్ష్యం



చీరాల, మేజర్‌న్యూస్: రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించే లక్ష్యంతో, 'స్వర్ణాంధ్ర 2047' దిశగా ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి పి. నిర్మలాదేవి తెలిపారు. చీరాల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో నిర్వహించిన 'రైతన్న మీకోసం' వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు.గవినివారిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను సాగు చేయించడం ద్వారా రైతుకు అన్ని విధాలుగా భరోసా కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చీరాల మండల తాసిల్దార్ గోపికృష్ణ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటల విలువ పెరగాలంటే తప్పని సరిగా వాల్యూ ఎడిషన్ జరగాలని తెలిపారు. కాఫీ, కోకోనట్, కోకోవా వంటి వాణిజ్య పంటలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి ఉత్పత్తులకు వాల్యూ ఎడిషన్ కల్పించడం ద్వారా ప్రపంచ స్థాయిలో డిమాండ్‌ను సృష్టించాలని సూచించారు. ఫుడ్ ప్రాసెసింగ్‌కు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## జాతీయస్థాయి హాకీకి చెరువుజమ్ములపాలెం విద్యార్థి ఎంపిక



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్:బాపట్ల: తిరుపతి జిల్లా చంద్రగిరిలో నవంబర్ 22-24 వరకు జరిగిన 69వ S.G.F.I రాష్ట్రస్థాయి అండర్-14 హాకీ ఛాంపియన్షిప్లో అద్భుత ప్రదర్శన చేసిన బాపట్ల జిల్లా, చెరువుజమ్ములపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ 8వ తరగతి విద్యార్థి ఎస్. జస్వంత్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ పోటీలు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో జరగనున్నాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.వి. కృష్ణారావు విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. పురుషోత్తం గారు జస్వంత్‌ను, వ్యాయామ ఉపాధ్యాయుడు బోయిన వీరచంద్రను మరియు పాఠశాలను వారి విజయానికి అభినందనలు తెలిపారు.



## వ్యక్తిత్వ వికాస పోటీల్లో గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం గర్ల్స్ హైస్కూల్‌లో వ్యక్తిత్వ వికాస ప్రతిభా పరీక్షను శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో క్రియేటివ్ చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహించింది. గతంలో ఉచితంగా పుస్తకాలు పొందిన 6%-%9 తరగతుల 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు సరోజిని ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. 9వ తరగతి పి.హేమంత్, 8వ తరగతి లాస్యప్రియ, ఆయుబ్ అన్సారి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీ య స్థానాలు సాధించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.



## బలోపేతానికి కృషి చేయాలి: గోనా చెన్నకేశవులు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం చేయాలనే లక్ష్యంతో మెజార్టీ తక్కువ వచ్చిన బూతులకు పార్టీ ముఖ్య నాయకులను బూతు పరిశీలకులుగా రాష్ట్ర పార్టీనియమించడం జరిగింది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పార్టీ హనుమంతుని పాడు మండలంలోని బూతులకు నియమించిన పరిశీలకులు గోన చిన్నకేశవులు స్టేట్ ఎడ్యుకేషన్ డైరెక్టరు, బొందలపాటి వెంకటరమణ బీసీ సెల్ అధ్యక్షులు (కంభం) బుధవారం హనుమంతుని పాడు, హాజీపురం, మిట్ట పాలెం, కిష్టం పల్లి బూతులు పరిశీలించి సంబంధిత బూతు ముఖ్య నాయకులతో కలిసి మెజారిటీ తక్కువ రావటానికి గల కారణాలను విశ్లేశించి వారి అభిప్రాయాలను తెలుసుకొని తగు సూచనలు చేసి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, మండల కార్య నిర్వాహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య, కూడలి దశ రథ, హెచ్‌యంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు తాతి రెడ్డి వీరనారాయణ రెడ్డి, బూతు కన్వీనర్ గంటా హరనాథ్ రెడ్డి, కో కన్వీనర్ గంటా ఆదినారాయణ రెడ్డి, హాజీపురం గ్రామ పార్టీ అధ్యక్షులు గాయం సుధాకర్ రెడ్డీ, బూతు కన్వీనర్ గాయం రామి రెడ్డీ, కో కన్వీనర్ షేక్ ఖాసీం, నీటి సంఘం ఉపాధ్యక్షులు గాయం సుబ్బారెడ్డి, కిష్టం పల్లి, మిట్టపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కన్వీనర్‌లు, తదితర నాయకులు పాల్గొన్నారు.



## చింతపూడులో 'రైతన్నా మీకోసం'

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాభివృద్ధి,రైతుల సమస్యల పరిష్కారం కోసం రైతన్నా మీకోసం కార్యక్రమం బుధవారం మండలంలోని చింతపూడు నాగులవరం రైతుభరోసా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రసంగాన్ని ప్రత్యక్షప్రచారం ద్వారా వీక్షించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు ప్రభుత్వం రైతులకోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించి అన్నదాత సుఖీభవ, పియం కిసాన్ పథకానికి ప్రతిఒక్కరు ఆధార్ అనుసంధానం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం రైతులను అన్నివిధాలా అభివృద్ధి చేయడానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు రైతులు ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు, కదిరి బాబు రావు వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, గుంటిమడుగు శ్రీనివాసవర్మ, ఏఇఓ పి.శ్రీని వాసులు, వ్యవసాయ సిబ్బంది రమ్య, నాయకులు ఇండ్లశ్రీను, కె.పెద్దన్న, పలువురు స్థానిక నాయకులు, రైతులు, వ్యవసాయ ఉద్యాన విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 6న అంబేద్కర్ వర్ధంతి సభకు తరలిరండి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సభ ఈ నెల 6వ తేదీన ఒంగోలులోని ఎన్జీవో భవనంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని, ఈ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. బుధవారం ఒంగోలులో ఎం.ఎస్.పి ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిసభను పురస్కరించుకొని, రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రం లో ప్రజాసేవలో విశిష్ట సేవలు అందజేసిన వారికి 'సామాజిక పరివర్తన' అవార్డులను కూడా అందజేయబడతాయని ఆయన తెలియజేశారు. వర్ధంతి కార్యక్రమంలో సామాజిక పరివర్తన అవార్డులతో పాటుగా పేద మహిళలు ,వితంతువులకు చీరలు పంపిణీ చేయబడును. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్ మాదిగ, బందారు సురేష్ పొగడ్త నారాయణ, అప్పారావు, కవల కోటి తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో వరినారు పీకివేత



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పాదర్తి రెవిన్యూ పరిధిలో మోటుమాల గ్రామంలో సర్వేనెంబర్ 32 బై 2లో ఒకటిన్నర సాగు చేస్తున్న వరి పంటను పంచాయతీ అధికారులు మనుషుల చేత పొలంలో నారును పీకి వేయించడం జరిగింది. సదరు ఈ భూమి గ్రామ కంఠంలో ఉన్నదని మండల రెవెన్యూ అధికారులు బోర్డును పెట్టడం జరిగింది ఈ స్థలాన్ని ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బోర్డు పెట్టారు. అయితే సాగుదారునికి మండల తహసీల్దార్ పట్టా పట్టాదారు పుస్తకం, ఇవ్వడం బ్యాంకు లోన్ పెట్టుకోవడం వంటివి జరిగాయి. గత నాలుగు సంవత్సరాలుగా ఇదే భూమిని సాగు చేసుకుంటూ ఉన్నాడు. పొలం చేసుకునే విధంగా అనుమతి ఇచ్చిందని తెలిసింది. దీనిపై జిల్లా కలెక్టర్ ను గ్రీవెన్స్‌లో ఆశ్రయించారని దీంతో కదిలిన రెవెన్యూ, పంచాయితీ యంత్రాంగం చివరకు పొలంలో నారు పీకి వేయడంతో ముగిసింది.

## హింసను అరికట్టుటంలో చిత్తశుద్ధి లోపించిన పాలకులు: రమాదేవి




ఒంగోలు, మేజర్‌న్యూస్:సమాజంలో రోజురోజుకీ మహిళలు, చిన్నారులపై పెరుగుతున్న హింసను అరికట్టేందుకు పాలకులు చిత్తశుద్ధితో ప్రయత్నాలు చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి అన్నారు. నవంబర్ 25న అంతర్జాతీయ హింసా వ్యతిరేక దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో జరుగుతున్న హింసా వ్యతిరేక ప్రచారోద్యమం లో భాగంగా స్థానిక గాంధీనగర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి, ఐద్వా జిల్లా నాయకులు బి రాజ్యలక్ష్మి, ఐద్వా నగర అధ్యక్షురాలు బి. గోవిందమ్మ, ఐద్వా నాయకురాళ్ళు యస్‌కె నాగూర్ బి, కె. రాజేశ్వరి, యస్‌డి అమీరు న్నీస్సా, కె. కోమలి, లక్ష్మి, టి.బాలమ్మ, రమణమ్మ, కోటేశ్వరమ్మ,స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# పొదిలికొండ పొదిలికి సంబంధించినది ఎవరు ఆపలేరు

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి శ్రీలక్ష్మీ నరసింహస్వామి కొండ పొదిలికి సంబంధించి దేనని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక విశ్వనాథపురం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల మనో భావాలు దెబ్బతీసేందుకు కొంతమంది పరిరక్షణ సమితి పేరుతో మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2004 -2009 మధ్యకాలంలోనే లక్ష్మీ నరసింహ స్వామి ఆలయమునకు ట్రస్ట్ చైర్మన్గా పొదిలి మండలం వారు పనిచేశారని, మిగతా అన్ని సందర్భాల్లో వైసిపి పార్టీకి చెందిన నాయకులు మర్రిపూడి మండలం నకు చెందిన వారిని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా నియమించిన మాట వాస్తవం కాదా అని ఆయన అన్నారు. అప్పుడు ఈ పరిరక్షణ సమితి ఏమైందని ప్రశ్నించారు. ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది తన హయాంలోనే జరిగిందన్నారు. మార్కాపురం జిల్లా సాధించానని, మార్కాపురం లకు జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చానని, వెలిగొండ ప్రాజెక్టు రెండోటన్నల్ సాధించానని, కానీ మొన్నటి వైసిపి ప్రభుత్వంలో పొదిలి చిన్న చెరువు కబ్జా చేశారని, పెద్ద చెరువును ఎన్ఎస్పి కెనాల్ నీళ్లు అంటూ ఫైనాన్షియల్ శాంక్షన్ లేకుండా పనులు ఏ రకంగా మొదలు పెట్టారన్నారు. అప్పుడు ఈపొదిలి పరిరక్షణ సమితి ఏమైందని ప్రశ్నించారు.మూడు వేల కోట్ల రూపాయలతో మార్కాపురం నియోజకవర్గానికి రిలయన్స్ ఇండస్ట్రీని తీసుకువచ్చాలని తద్వారా వేల ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు వస్తాయని ఇప్పటివరకు ఏ ఇతర నాయకుడు మార్కాపురం నియోజకవర్గానికి ఏం చేశారు చెప్పాలని పరిరక్షణ సమితి నాయకులను ప్రశ్నించారు.కార్యక్రమంలో మండల,పట్టణ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత

### సాగులో నూతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### దొడ్డవరంలో 'రైతన్నా మీకోసం'లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్ : రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చెప్పారు. 'రైతన్నా - మీకోసం' కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని దొడ్డవరంలో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట ఉత్పత్తులకు అవసరమైన గిట్టుబాటు ధరలు కల్పించడంతోపాటు సాగులో నూతన పరిజ్ఞానాన్ని రైతులకు ప్రభుత్వం అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. వినూత్న విధానాలతో రాబడి పెంచుకునేలా రైతులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఆయా విషయాలపై అవగాహన కల్పించేందుకే ఇలాంటి ప్రత్యేక వారోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగులో రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకు క్షేత్రస్థాయిలో వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటున్నట్లు చెప్పారు. భూమి రకం, వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు వారు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, బీసీ సంక్షేమ అధికారి నిర్మల జ్యోతి, తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ముందుగా తూర్పుగోదావరి జిల్లా నల్లజర్లలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో పాల్గొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన ప్రసంగాన్ని వీరంతా వీక్షించారు.

## మల్లవరం దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయింపు

### ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్నేని రాఘవరావు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి సిసిఎఫ్ ఫండ్ కోటి 50 లక్షలు నిధులను ప్రభుత్వం కేటాయించినట్లు ఆలయం ట్రస్టు బోర్డు చైర్మన్ మార్నేని రాఘవరావు బుధవారం తెలిపారు. దేవాలయం దినదినాభివృద్ధి కావడంతో పాటు జిల్లాకే తలమానికమైన గుండ్లకమ్మ రిజర్వాయర్ ఆనుకుని ఉండడంతో సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ దేవాలయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కోటి 50 లక్షల రూపాయలు సీసీఎఫ్ ఫండ్ కేటాయించేందుకు తన వంతు సహకారం అందించారు. మల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి శ్రీవారి వనం కమిటీ సభ్యులు సహకారంతోపాటు ఆయుర్వేద పరంగా మొక్కలు పెంచి తనదైన శైలిలో శ్రీవారి కమిటీ సభ్యులు దాతల సహకారంతో మల్లవరం దేవస్థానం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయడంతో పాటు హైకోర్టు న్యాయమూర్తులు రావడంతో దేవాలయం మంచి అభివృద్ధికి దోహదం కావడంతో సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన చొరవతో కోటి యాభై లక్షలు నిధులను కేటాయించారు. దీంతో ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు మార్నేని కృష్ణారావు రాంబాబు శ్రీనివాసరావు పద్మావతి ఇంటూ రి వెంకటేశ్వర్లు రమాదేవి తో పాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కె.వి పాలెంలో కౌశలం పరీక్ష నిర్వహణ



చీమకుర్తి, మేజర్‌న్యూస్: నిరుద్యోగ యువతకు "కౌశలం" ద్వారా ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పిస్తుందని కె.వి పాలెం పంచాయితీ అభివృద్ధి అధికారి ఎం.శ్యాం కుమార్ పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి మండలం లోని కూనంనేనివారిపాలెం (కె. వి. పాలెం) గ్రామ సచివాలయం నందు ఎన్.డి.ఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరోద్యోగ యువతకు ఇంటి వద్దనే ఉద్యోగం దిశగా చెప్పట్టిన కౌశలంలో గ్రామంలో 25 మంది దరఖాస్తు చేయటం జరిగిందని, వారిలో మొదటి విడతగా 10 మందికి 2.12.25 నుండి 6.12.25 వరకు రోజు కు ఇద్దరు చొప్పున కె.వి.పాలెం సచివాలయం లో పరీక్ష నిర్వహించడం జరిగిందని, బుధవారం నిర్వహించిన పరీక్షలో రాతికింది. సిద్ధార్థ S/o నరసింహా రావు హాజరైనారని, ఎగ్జామ్స్‌ను గ్రామ సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ (డి.ఏ )జి. నరేష్ మరియు పంచాయతీ అభివృద్ధి అధికారి ఎం. శ్యామ్ కుమార్ నిర్వహించారు.

# క్విస్ ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్‌కేసీ ట్రస్ట్ మెగా రక్తదాన శిబిరం

### స్వచ్ఛందంగా 70 మంది విద్యార్థులు రక్తదానం

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత్ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్ డీ ఎఫ్ సీ బ్యాంక్, రిమ్స్ బ్లడ్ సెంటర్ సంయుక్త సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు చెందిన 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని, రక్తం దొరకక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఏర్పడ్డాయని క్విస్ విద్యాంసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,



విద్యార్థుల్లో సేవా భావం పెంపొందించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి అన్నారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి హనుమంతరావు, హెచ్‌డీ ఎఫ్‌సీ క్లస్టర్ హెడ్స్ శ్రీకాంత్ సుకుబోయిన, రేగుల గిరిబాబు, బీఎం మండవ రాధారాణి, బీవోఎమ్ మల్లికార్జున జాజుల, బ్యాంక్ సిబ్బంది, రిమ్స్ రక్తదాన కేంద్రం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్ పర్యవేక్షించారు.

# బాపట్ల జిల్లా అభివృద్ధికి రూ.3,191 కోట్లతో 9 ప్రాజెక్టులు

సూర్య ప్రతినిధి బాపట్ల



బాపట్ల జిల్లాలో రూ.3,191 కోట్లతో జరుగుతున్న ప్రాజెక్టుల నిర్మాణం జిల్లాను వేగంగా అభివృద్ధిలోకి తీసుకువెళ్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ న్యూ విసి హాల్లో హైబ్రిడ్ మోడ్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిపై సుదీర్ఘంగా సమక్షించారు. బాపట్ల జిల్లాలో చేపట్టిన పనులను అధికారులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల జిల్లా రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉన్నందున ఈ ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా పర్యాటకంగానూ నూతన ఒరవడి సంతరించుకోనుందన్నారు. బాపట్లలో 9 ప్రాజెక్టులు నిర్మాణం జరుగుతున్నట్లు వివరించారు. వీటిని త్వరగా పూర్తిచేస్తే అభివృద్ధితోపాటు పర్యాటక రంగంగా బాపట్ల జిల్లా విరాజిల్లుతుందన్నారు. వాటి పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులలో జాప్యం లేకుండా చూడాలని, సమస్యలు వస్తే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలన్నారు. 167-ఎ వాడరేవు నుంచి పిడుగురాళ్ల వరకు రూ.796.93కోట్లతో నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులు నాణ్యతతో చేపట్టాలన్నారు. వాగులుంటే వాటికి చప్టాలు నిర్మించాలని, రైల్వే ఓవర్ బ్రిడ్జి త్వరగా పూర్తి చేయాలన్నారు. బెంగళూరు-కడప-విజయవాడ జాతీయ రహదారి 544-జి నిర్మాణ పనులు రూ.458.65 కోట్లతో జరుగుతున్నాయన్నారు. బాపట్ల జిల్లాను తాకుతూ రహదారి వెళ్తుందన్నారు. నాణ్యతతో పనులు చేయాలని సూచించారు. రూ.1,700.2 కోట్లతో నిర్మిస్తున్న గుంటూరు- నిజాంపట్నం జాతీయ రహదారి పనులు వడివడిగా సాగాలన్నారు. రూ.9.75 కోట్లతో చేపట్టిన రేపల్లె-నిజాంపట్నం రాష్ట్రీయ రహదారి నిర్మాణంలో జాప్యం ఉండరాదన్నారు. అలాగే రూ.8.91 కోట్లతో 4.6 కిలోమీటర్ల మేర నిడుబ్రోలు-చందోలు రాష్ట్రీయ రహదారి విస్తరణ పనులు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ రూ.88.08 కోట్లతో చేపట్టిన పనులు గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జట్టి నిర్మాణం త్వరగా జరిగితే మత్స్యకారులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్కు 108.36 ఎకరాలు కేటాయించగా, ప్రస్తుతం 84.4 ఎకరాలలో నిర్మాణానికి భూమి చదునుతో సిద్ధం చేస్తున్నామన్నారు.స్వదేశీ దర్శన్ పేరుతో రూ.97.52 కోట్లతో పర్యాటక రంగం అభివృద్ధికి పనులు మొదలయ్యాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో భాగంగా ఆదర్శనగర్ కాల్వలో హౌస్ బోట్ ప్రాజెక్ట్ ను సూర్యలంక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. మరో రెండు ఎకరాల భూమిని పరిశీలించాలని ఆర్డీవో ను ఆదేశించారు.



## ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

కొండేపి, మేజర్‌న్యూస్: ప్రపంచ దివ్యంగుల దినోత్సవం వేడుకలు మండలంలోని ఎంపీపీ స్కూల్ దాశరెడ్డి పాలెం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక విద్యాశాఖ అధికారి కే.సురేఖ అధ్యక్షత వహించారు రామారావు ఈసందర్భంగా సురేఖ మాట్లాడుతూ దివ్యాంగులు లను వేరుగా చూడకుండా సమాజంలో కలుపుకొని అందరితో పాటు అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లాలన్నారు అలాగే ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ రకాల అలవెన్స్ ఉపకార వేతనాలు సక్రమంగా అదేవిధంగా ప్రత్యేక ఉపాధ్యాయులు చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమానికి శంకర రెస్టారెంట్ అధినేత కొండేపి ఉప సర్పంచ్ వాసవి శంకర్ స్వీట్స్, ఫ్రూట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మండల భవిత కేంద్ర జ్యోతి హనుమంతరావు, పాఠశాల సిబ్బంది పాల్గొ న్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## తనిఖీ చేసిన జిల్లా పరిశీలకులు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: జిల్లా పరిశీలకులు, డైట్ సీనియర్ లెక్చరర్ విజయకృష్ణ అకడమిక్ మానిటరింగ్‌లో బాగంగా మండలంలోని భీమవరం మెయిన్, ఎఎపి ఆదర్శ ప్రాథ మిక పాఠశాలను బుధవారం సందర్శించారు. విధ్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు, పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. టీచర్స్ హ్యాండ్ బుక్స్, విద్యార్థుల అసెస్మెంట్ బుక్‌లెట్లు,వర్క్‌బుక్స్ హెచ్ పిసిలను పరిశీలించి పెండింగ్‌లో ఉన్న ఎంట్రీలపై సూచనలు ఇచ్చారు. ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్‌లు తప్పనిసరిగా ఉపయోగించాలి రిఫ్లెక్షన్ డైరీ ఐటమ్స్ రాసి ప్రధానోపాధ్యా యుల ద్వారా అప్రూవ్ చేయించుకోవాలని తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను తరగతి వారిగా చెక్ చేసి తెలుగు సబ్జెక్ట్‌లో వెనుకబడి వున్నారని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ స్కిల్స్ పై బాగా దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. విస్తృతంగా తనిఖీలు వుంటాయని మండలంలోని ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణయ్య, సిఆర్‌పి అమూల్య, ప్రధానోపాధ్యాయులు వేల్పుల రమేష్, బీవీ నాగమణి పాల్గొన్నారు.

## విద్యార్థుల తాగునీటి సమస్యకు పరిష్కారం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: స్థానిక మార్కాపురం ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ ఉదారంతో బుధవారం డీప్ బోర్ వేయడం జరిగింది. మార్కాపురం ఐటిఐ కాలేజీలో విద్యార్థులు త్రాగునీటి సమస్యతో బాధపడుతున్న విషయాన్ని ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.వాసుబాబుతో పాటు కళాశాల స్టాఫ్ జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ బిషప్ రెవరెండ్ డాక్టర్ గుర్రం శేఖర్ దృష్టికి తీసుకొని రావడంతో, త్రాగునీటి సమస్య ఆవశ్యకత తెలిసిన జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్ నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో విద్యార్థుల త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని భావించిన జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్ బోరు బండిని తీసుకొని వచ్చి ఐటిఐ కళాశాలలో డీప్ బోర్ వేయించడం జరిగింది. మొదట ఐటిఐ ప్రిన్సిపల్ బి.వాసు బాబు బోరు బండిని ప్రారం భించారు. అనంతరం డిప్ బోర్ ద్వారా సమృద్ధిగా నీరు రావడంతో జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ యాజమాన్యం, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. డీప్ బోరుకు కావలసిన మోటారు, ప్యానెల్ బోర్డు, పైపులు వెంటనే బిగిస్తామని జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ ట్రెజరర్ శ్రీమతి సునీత రూత్ బెన్ని తెలిపారు. కళాశాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరించాల్సిందిగా కోరుతూ అడిగిన వెంటనే తమ సమస్యను కాదనక కళాశాలలో డీప్ బోరు వేసిన జీజస్ లవ్స్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గుర్రం శేఖర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ స్టాఫ్, విద్యార్థులు, జీసస్ లవ్స్ మినిస్ట్రీస్ కో-ఆర్డినేటర్ ఎం.ఎస్.విజయ్ కుమార్, సూపర్ వైజర్స్ దిలీప్ కుమార్, ఓబులేసు, వెంకట స్వామి, ఆఫీస్ స్టాఫ్ దివ్య జ్యోతి పాల్గొన్నారు.

## మోపాడు రిజర్వాయర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలో ముఖ్య నీటి వనరైన మోపాడు రిజర్వాయర్‌ను బుధవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పరిశీలించారు. ఇటీవల కురిసిన మోంథా తుఫాన్ తాకిడికి రిజర్వాయర్‌లో నీరు చేరింది. ఈ నేపథ్యంతో ఆయకట్టు మరియు తూముల పరిస్థితులను క్షుణ్ణం గా పరిశీలించి భవిష్యత్ వరద ప్రమాదాల నివారణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, రిజర్వాయర్ వైస్ చైర్మన్ మొరు బోయిన నరసింహారావు, సింగిల్ విండో అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు, అయ్యవారిపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మార్నేని రామకృష్ణ, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు యిర్రి కోటిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు మెంటా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తప్పవు



దర్శి, మేజర్‌న్యూస్: మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎం.మురళి హెచ్చరించారు. ఇటీవల కాలంలో మైనర్లు ద్విచక్ర వాహనాలు, కారులు నడుపుతూ రోడ్లపై తిరుగుతున్నారని మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. వారికి ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ గాని భద్రతానీయమావళి కూడా తెలియకుండా వాహనాలను నడుపుతు న్నారన్నారు. పోలీసులకు పట్టుపడితే 5000 రూపాయలు జరిమానా విధించనున్నట్లు ఎస్సై తెలిపారు. వాహనాలు నడిపిన మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మురళి తెలియజేశారు.



## బాపట్ల - మార్కాపురం మధ్య రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలి: ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల - మార్కాపురం మధ్య రైల్వే లైన్ నిర్మాణం చేపట్టాలని లోక్ సభ ప్యానల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. బాపట్ల - మార్కాపురం మధ్య కొత్త బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ నిర్మాణానికి సాధ్యత అధ్యయనం తుదిస్థానం సర్వే ను తక్షణమే అమలు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. అంతేకాకుండా ఈ రైల్వే లైన్ బాపట్ల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు మీదుగా మార్కాపురం వరకు పయనిస్తుందని, బాపట్ల, ప్రకాశం జిల్లాల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరుతుందని పేర్కొన్నారు. గ్రామీణ సెమీ అర్బన్ ప్రాంతాలలో ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, కార్మికులకు ఈ రైల్వే లైను ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రాంతాలలో వరి, మిరప, పత్తి, పొగాకు పంటలకు ప్రధాన కేంద్రం కాబట్టి అద్దంకి పరిసరాలలో సమృద్ధిగా ఉన్న సున్నపురాయి ఎగుమతి స్థాయి గ్రానైట్ నిక్షేపాల భారీ రవాణాకు రైలు మార్గం ఎంతగానో దోహదపడి రవాణా ఖర్చులను తగ్గిస్తుందన్నారు. తూర్పు తీరానికి మార్కాపురం, నంద్యాల, కర్ణాటక కు మధ్య సరుకు రవాణా కోసం ఇది సమర్థవంతమైన మార్గాన్ని సృష్టిస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు ఖర్చు ప్రయోజన దృక్పథం అత్యంత అనుకూలంగా ఉందని, ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ ను నెరవేర్చడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ తక్షణమే స్పందించాలని ఆయన కేంద్ర మంత్రి వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు.

## గంజాయి రవాణా ప్రయత్నం విఫలం, ఇద్దరు అరెస్టు



చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం ప్రాంతంలో గంజాయి రవాణా ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా చినగంజాం ఎస్ఐ రమేష్ టీ- జంక్షన్ వద్ద పహారా ఏర్పాటుచేసి అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద సోదాలు జరిపినప్పుడు 100 గ్రాముల గంజాయి బయటపడింది. పోలీసులు మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ఒకరు బొప్పూడి గ్రామానికి చెందినవాడిగా, మరొకరు చినగంజాం వాసిగా గుర్తించబడ్డారు.పోలీసులు తెలిపారు, కేసు పై దర్యాప్తు కొనసాగుతుందని మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తారని.



## కాలువలో పడి యువకుడి గల్లంతు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని రాజుపాలెం గ్రామానికి చెందిన పెద్దపూడి సుబ్బారెడ్డి కుమారుడు పెద్దపూడి సురేందర్ రెడ్డి (22) రాజుపాలెం సమీపంలో గల నాగార్జునసాగర్ కుడి ప్రధాన కాలువలో నీటి ప్రవాహంలో పడి గల్లంతయ్యాడు. సురేందర్ రెడ్డి బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నట్లు సమాచారం. తమ సమీప బంధువులు శబరిమల వెళుతున్న సందర్భంగా రాజుపాలెం వచ్చి బుధవారం సాగర్ ప్రధాన కాలువకు వెళ్లి కాలు జారీ పడిపోయినట్లు తమ బంధువులు తెలిపారు. విషయం సురేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు బంధువులకు తెలియడంతో కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే కాలువలో వెతికేందుకు సురేందర్ రెడ్డి బంధువులు రాజుపాలెం గ్రామస్తులు కాలువలో వెతుకుతున్నారు.

## నూతన ఎస్ఐగా సుబ్బారావు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు నూతన ఎస్సైగా గారపాటి సుబ్బా రావు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. తిరుపతిలో ట్రాఫిక్ ఎస్ఐగా పని చేస్తూ బదిలీపై ఉలవపాడుకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కె.అంకమ్మ బదిలీపై నెల్లూరు విఆర్‌కు వెళ్లారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## అన్నదాతకు అండగా చంద్రన్న ప్రభుత్వం

- రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా ఎఫ్‌పిఓలు
- రైతులకు ఏ కష్టం రానివ్వం.. అండగా ఉంటాం
- బర్లీ రైతులును ఆదుకున్న ఘనత ప్రభుత్వానిదే
- రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తాం
- సమస్యలు పరిష్కరించేలా ఎఫ్‌పిఓలతో సంఘటితం
- పంటలకు మద్దతు ధర, పథకాలు పునరుద్ధరణ
- రైతన్నా... మీ కోసంలో ఎమ్మెల్యే ఏలూరి



చిన్నగంజాం మేజర్‌న్యూస్: అన్నదాతకు చంద్రన్న సారధ్యంలో కూటమి ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందని, ఎఫ్‌పిఓలు రైతుకు బలం రైతు బలమే రాష్ట్ర బలం అన్న నినాదంతో ప్రభుత్వం కదులుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం చిన్నగంజాం రైతు భరోసా కేంద్రంలో రైతన్నా...మీ కోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి రైతు కుటుంబానికి విశ్వాసం కలిగించే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ప్రస్తుతం పనిచేస్తున్న చంద్రన్న ప్రభుత్వం మాత్రమే అన్నారు. రైతు సమస్యలను అర్థం చేసుకుని, సమయానుకూల నిర్ణయాలు తీసుకుంటూ, పంట పండించడం నుంచి మార్కెట్‌లో అమ్మకం వరకు అన్నింటిలోనూ రైతుకు తోడుగా నిలుస్తోందన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని పేర్కొన్నారు.రైతు సంతోషమే గ్రామాభివృద్ధికి మూలం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు

### రైతుల వెన్నుదన్నుగా ఎఫ్‌పిఓలు

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతుల అనిశ్చితి, మధ్యవర్తుల దోపిడీ నేపథ్యంలో ప్రభుత్వం ఎఫ్‌పిఓల ను బలోపేతం చేస్తూ రైతులను సంఘటితం చేస్తోందని పేర్కొన్నారు.

### బర్లీ రైతుల పక్షాన నిలిచిన ఘనత

నల్లబర్లీ బర్లీ రైతులు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ముందడుగు వేసి వారిని ఆదుకోవడం కూడా సీఎం చంద్రబాబు ప్రభుత్వ గొప్పతనం అన్నారు. బర్లీ టొబాకో కొనుగోళ్లలో ఆలస్యం, ధరల పడిపోవడం , పొగాకు కంపెనీలు కొనుగోలు చేయకపోవడంతో రైతులను ఆందోళనకు గురిచేసినప్పటికీ, ప్రభుత్వం జోక్యం చేసుకొని సమయానికి చర్యలు తీసుకోవడంతో రైతులలో నమ్మకం పెరిగిందన్నారు.

### రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి...

రైతులు పండించిన ప్రతి పంటకు మద్దతు ధర కల్పిస్తూ గత ప్రభుత్వంలో నిర్వీర్యాని గురైన అనేక పథకాల పునరుద్ధరణ వరకూ సమగ్ర చర్యలు చేపట్టామన్నారు. చంద్రన్న ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పలు యంత్ర పరికరాలు సూక్ష్మ పోషకాలు, డ్రిప్ ఇరిగేషన్ వంటి అనేక పథకాలను అమలు చేసి రైతులకు అండగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి లవన్న, డి ఎల్ డి ఓ పద్మావతి ,తాసిల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో ధనలక్ష్మి ,ఏవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

దర్శి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి గోపాలకృష్ణ అన్నారు. రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అన్ని విధాల మేలు చేస్తుందని రైతులు ఈ పథకాలను ఉపయోగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ కోరారు బుధవారం మండలంలోనీ సామంతపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే రాధ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందరికీ మేలు చేసే విధంగా రైతులకు అన్నదాత సుఖీభవ అనేక పథకాలను ప్రవేశపెట్టి మేలు చేస్తుందని పేర్కొన్నారు .

# ప్రతి ఇంటికి తాగునీరు.. ప్రతి పంటకు సాగునీరు లక్ష్యం





- రూ.122 కోట్లతో రహదారులకు మహర్దశ
- రోల్ మోడల్‌గా అద్దంకి నియోజకవర్గం
- రూ.57 కోట్లతో రక్షిత తాగునీరు పథకం
- ముంపు గ్రామాలకు పూర్తిస్థాయి మౌలిక వసతులు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను ఆదర్శంగా తీసుకుని అద్దంకి నియోజకవర్గ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలంలోని ముంపు గ్రామమైన యర్రబాలెం గ్రామంలో బుధవారం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. నియోజకవర్గంలో చేపట్టిన పనుల పురోగతి పై మంత్రి గొట్టిపాటి వారితో చర్చించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన చివరి లబ్ధిదారునికి కూడా సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో ముందుకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు. అధికారులు కూడా అదే స్ఫూర్తితో అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఆర్.డబ్ల్యూ.ఎస్ కింద రూ.57.50 లక్షలతో ప్రతి ఇంటికీ సురక్షిత తాగు నీరు అందించే పనులు ప్రారంభించామని అధికా రులు మంత్రి గొట్టిపాటికి వివరించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని మంత్రి సూచిం చారు. అద్దంకి నియోజకవర్గాన్ని దేశంలోనే రోల్ మోడల్ గా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలూ చేపడుతు న్నామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

### కోట్లాది నిధులతో బీటీ, సీసీ రోడ్లు

అద్దంకి నియోజకవర్గంలోని అన్నీ రహదారులను ఆధునీకరిస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. అవసరం అయిన ప్రాంతాల్లో తారు రోడ్లతో పాటు సిమెంట్ రోడ్లను కూడా కొత్తగా వేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించి రూ.40.46 కోట్లతో బీటీ రోడ్లను, రూ.47 కోట్లతో సీసీ రోడ్లను వేస్తున్నామ న్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రూ.35.93 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

### ముంపు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు

అద్దంకి పరిధిలోని ముంపు గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు. యర్రబాలెం, తమ్మవరం, అనమనమూరు, మనికేశ్వరం, దేనువకొండ, కొటికలపూడి, కుంకుబాడు గ్రామాల వారితో మాట్లాడిన ఆయన వారికి పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం ముంపు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా ఆపేసిందని ఆయన విమర్శించారు. తాగునీటి పథకాలు, ఇళ్ల స్థలాలు, రహదారులు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందరికీ అందుబాటులోకి తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### సోలార్‌తో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు

సోలార్ పథకంతో రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు గణనీయంగా తగ్గుతాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. బీసీలు అయితే రూ.98 వేలు, ఇతరులు రూ.78 వేలు సబ్సిడీ ద్వారా సోలార్ పథకాన్ని వినియోగించుకోవచ్చని మంత్రి వెల్లడించారు. దీనితో పాటు ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి విద్యుత్ ఛార్జీల భారం తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ముందుగా రూ.1.20 కోట్లతో నిర్మించిన యర్రబాలెం - తిమ్మనపాలెం తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం రూ.30 లక్షలతో నిర్మించనున్న దేవాలయ ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా ముంపు గ్రామాల ప్రజలతో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## అనకర్లపూడిలో 'రైతన్న మీకోసం'



కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని అనకర్లపూడి గ్రామంలో బుధవారం రైతు సేవా కేంద్రం నందు రైతన్న మీకోసం కార్యక్రమానికి సంబంధించి గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఏడిఏ రైతులతో మాట్లాడుతూ నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ప్రాసెసింగ్, ప్రభుత్వ పథకాలు అదేవిధంగా ప్రత్యమన్యాయ పంటలు గురించి తెలియజేశారు. తెల్ల బర్లి పొగాకు సాగు చేసే రైతులు ఎవరైనా ఉన్న యెడల కంపెనీ వాళ్ళతో వప్పధం ఉన్న వాళ్ళు మాత్రమే సాగు చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారి మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతులు వ్యవసాయ, అనుబంధ శాఖల నుంచి ప్రభుత్వం వారు అందించే అన్ని పథకాలను వినియోగించుకొని రైతులు తమ తలసరి ఆదాయాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాశీల్దార్ శ్రీనివాసరావు ఎంపిడిఓ, ఎఇఓ పి.కుమార్, విఎఎ వెంకటేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు





చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మహిళా సంఘాల స్ఫూర్తితో దివ్యాంగుల గ్రూపులు కూడా తమ స్వయం సంఘాలను బలోపేతం చేసుకుని ఆర్థిక విప్లవం దిశగా ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమని ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు పేర్కొన్నారు. బుధవారం ప్రపంచ దివ్యం గుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్న గంజాం మండల కేంద్రంలో జరిగిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దివ్యాంగులతో ఆయన ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అత్యంత పట్టుదలతో జీవితం గెలిచే యోధులు అని, వారి ఆర్థిక-సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం పోషించే పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. స్వయం సహాయక సమూహాల తరహాలో దివ్యాంగులకు ప్రత్యేక మద్దతు, రుణాలు, శిక్షణలు, ఉపాధి అవకాశాలను ప్రభుత్వం మరింత విస్తృతంగా అందించడానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. దివ్యాంగుల సంక్షేమం మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశం ఉపాధి, విద్య, ఆరోగ్యం, పింఛన్ల పెంపు, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.గ్రామ స్థాయిలో దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మహిళ ఆర్థిక శక్తి పెరిగేలా వారిని నమ్మి వారికి ఎన్నో అవకాశాలు కల్పిస్తూ, ఆర్థిక విప్లవానికి నాంది పలికిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు.

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్

కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వికలాంగులకు పెన్షన్ పెంచడం మొదలు ఎన్నో గొప్ప కార్యాలు చేయడం జరిగిందని తెలిపారు.మండలంలో వికలాంగులను గుర్తించి వారికి మేలు చేయాలని ఇంతమందికి ఇన్ని రకాల పరికరాలు ఇవ్వడం గొప్ప విషయమని మండల వెలుగు అధికారులను అభినందించారు. ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ వికలాం గులకు వారికి అవసరమైన పనిముట్లు ప్రభుత్వం ద్వారా మరియు దాతలు ద్వారా ఇవ్వటం గౌరవిం చదగ్గర విషయం అని తెలిపారు.30 దశాబ్దల నుంచి తీవ్ర సమస్యగా ఉన్న రాజుబంగారుపాలెం-పెదగంజం గ్రామాల మధ్య వారధి నిర్మాణం, ఎమ్మెల్యేగా సాంబశివరావు ఎన్నికైన వెంటనే వంతెన నిర్మాణం చేశారని పేర్కొన్నారు . కష్టాలు వస్తే నేనున్నానని అని ముందుకు వచ్చే ఏకైక వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. పొగాకు పంట కొనుగోలు విషయంలో సీఎం చంద్రబాబు అధికారులను, మంత్రులను ఒప్పించి పొగాకు పంట కొనుగోలు చేయించిన ఒకే వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అన్నారు.ఏపీఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో 450 దివ్యాంగులు ఉన్నరని, వీరందరికీ లోన్స్ ఇప్పించటం జరిగిందని, గత ఏడాది సిఐ ఎఫ్ ద్వారా 30 లక్షల రూపాయల లోన్స్ ఇవ్వటం జరిగిందని తెలిపారు.మండలంలోని ఉన్న వికలాంగులందరికీ అవసరమైన పనిముట్లు 100% ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయుడు హనుమంతరావు, ఆజాద్, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, కొండలు, లక్ష్మి, సంధ్య, రామాంజనేయులు, సత్యం, సందు శీను, తదితరులు పాల్గొన్నారు.